సత్యం, సమర్థత, విశ్వసనీయత

WWW.SAKSHYAM.COM

# సాక్ష్యం

తెలుగు దినపత్రిక

సంపుటి: 16 | సంచిక: 358

పేజీలు: 08 | వెల: రూ.2:00

హైదరాబాద్ | గురువారం 25 డిసెంబర్ 2025

Published from Hyderabad, Vijayawada.

## గుజరాత్ నుంచి తీసుకు వచ్చి పిల్లల విక్రయం

- 20మంది ముఠా సభ్యులను పట్టుకున్నాం
- మాదాపూర్ డీసీపీ రితు రాజ్ వెల్లడి
- సృష్టి తరహాలో మరో మోసం బట్టబయలు
- పిల్లలను విక్రయిస్తున్న ముఠా గుట్టురట్టు

హైదరాబాద్,డిసెంబర్24(సాక్ష్యం): చిన్నారుల అక్రమ రవాణాకు పాల్పడుతున్న ముఠాను మాదాపూర్ ఎస్‌వోటీ పోలీసులు అరెస్టు చేశారు. వివరాలను మాదాపూర్ డీసీపీ రితు రాజ్ మీడియా సమావేశంలో వెల్లడించారు. గుజరాత్ నుంచి చిన్నారులను తీసుకొచ్చి హైదరాబాద్, మంచిర్యాలలో విక్రయించారు. దాదాపు 20 మంది ముఠా సభ్యులను అదుపులోకి తీసుకున్నాం. ముఠాలో సృష్టి ఫెర్టిలిటీ కేసుకు సంబంధించిన నిందితులు ఉన్నట్టు గుర్తించాం. సృష్టి కేసులో బెయిల్‌పై వచ్చి చిన్నారులను విక్రయిస్తున్నారు. ఒక్కో చిన్నారిని రూ.4లక్షల నుంచి రూ.5 లక్షలకు విక్రయిస్తున్నట్టు దర్యాప్తులో తేలిందని డీసీపీ తెలిపారు. దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి పిల్లలను తెచ్చి అమ్ముతున్న ముఠా గుట్టును పోలీసులు రట్టు చేశారు. హైదరాబాద్‌లో దాదాపు 15 మంది

మిగతా 2 లో..



## నీటి ద్రోహంపై జవాబు చెప్పలేక నిక్పష్టపు మాటలు

హైదరాబాద్,డిసెంబర్24(సాక్ష్యం): 2028లో తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీని బొంద పెట్టడం ఖాయమని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. కోస్గి సభలో సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై కేటీఆర్ మండిపడ్డారు. నీటి ద్రోహంపై జవాబు చెప్పలేక నికృష్టపు

మిగతా 2 లో..



## తెలుగు రాష్ట్రాల్లో చలి కొరికేస్తోంది

హైదరాబాద్,డిసెంబర్24(సాక్ష్యం) :తెలుగు రాష్ట్రాలను చలి పులి భయపెడుతోంది. ఎముకలు కొరికే చలితో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. వైరల్ రోగాలు

మిగతా 2 లో..



## నేను కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నా

హైదరాబాద్,డిసెంబర్24(సాక్ష్యం): తాను కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నానని ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ అన్నారు. మిగతా ఫిరాయింపు ఎమ్మెల్యేలు ఎవరు, ఏ పార్టీలో ఉన్నారో తనకు తెలియదని వ్యాఖ్యానించారు. 'నేను ఏ పార్టీలో ఉంటే ఆ పార్టీ గెలుస్తుంది. జీహెచ్ఎంసీలో కాంగ్రెస్, ఎంఐఎం కలిపి మొత్తం 300 డివిజన్లు గెలుస్తాయి. గ్రేటర్ హైదరాబాద్ అంతటా ప్రచారం

మిగతా 2 లో..

# అధికారం దక్కనివ్వా

### నేనున్నంత కాలం.. నీకు అధికారం కల్లే




పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఒక్క ప్రాజెక్టు పూర్తి చేయలేదని సీఎం రేవంత్ రెడ్డి మండిపడ్డారు. కేసీఆర్ సీఎం అయినా కొడంగల్‌కు నీళ్లు రానివ్వలేదని ఆక్షేపించారు. పాలమూరు, కల్వకుర్తి, భీమా, నెట్టెంపాడు ప్రాజెక్టులు పూర్తి చేయలేదన్న రేవంత్ రెడ్డి కృష్ణాపై ఒక్క ప్రాజెక్టు పూర్తి చేయలేదు ఒక్క ఎకరాకు నీళ్లు ఇవ్వలేదన్నారు. పదేళ్లలో కాంట్రాక్టర్లకు రూ.1.83 లక్షల కోట్ల బిల్లులు మాత్రం చెల్లించారని విమర్శించారు. కమీషన్ల రూపంలో రూ.వేల కోట్లు కేసీఆర్ కుటుంబం పొందిందని సీఎం ఆక్షేపించారు. చెప్పులు లేకుండా తిరిగిన వాళ్లకు బీఆర్ఎస్ పాలనలో బెంజ్ కార్లు వచ్చాయన్నారు. తెలంగాణలో కేసీఆర్ కుటుంబం మాత్రం బాగుపడిందని రేవంత్ రెడ్డి ధ్వజమెత్తారు.




- రాష్ట్రంలో బిఆర్ఎస్, కేసీఆర్ ఇక గత చరిత్రే
- కేసీఆర్‌వి సోయిలేని మాటలు.. స్థాయిలేని విమర్శలు
- వరుస ఓటములు ఎదురయినా సిగ్గురాలేదా!?
- నన్నూ.. నా కుటుంబాన్ని ఇబ్బంది పెట్టినా పట్టించుకోలే
- కేసులు పెట్టి జైలుకు తోసినా లాభం లేదని మిన్నకున్నా
- ఫామ్‌హౌజ్‌నే జైలుగా మార్చుకుని ఉంటున్నావని గుర్తుంచుకో
- నీలా పాస్‌పోర్టు బ్రోకర్ దందా చేసి పైకి రాలేదు
- సొంత చెల్లిని మెడబట్టి గెంటిన కెటిఆర్ నాపై విమర్శలా
- నీలాంటి వారిని చాలామందిని చూసా.. గుర్తుంచుకో
- కిందిస్థాయి నుంచి వచ్చి ముఖ్యమంత్రిని అయ్యా
- కొడంగల్ సభలో కేసీఆర్‌పై రేవంత్ ఘాటు విమర్శలు

మహబూబ్‌నగర్,డిసెంబర్ 24(సాక్ష్యం): తాను రాజకీయాల్లో ఉన్నంతకాలం కేసీఆర్, ఆయన కుటుంబానికి అధికారం దక్కనివ్వనని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శపథం చేశారు. మంతరిగా, కేంద్రమంత్రిగా, సిఎంగా పదేళ్లు పనిచేసిన కెసిఆర్ నాలుగు మంచి మాటలు చెప్పకుండా తోలు తీస్తానంటూ చేసిన వ్యాఖ్యలపై మండిపడ్డారు. నీలాగా తిట్టుడు మొదలు పెడితే తట్టుకోలేవు కెసిఆర్ అంటూ హెచ్చరికలు చేశారు. నారాయణపేట జిల్లా కోస్గిలో ఏర్పాటు చేసిన సర్పంచ్‌ల సన్మాన సభలో సీఎం మాట్లాడుతూ.. కేసీఆర్‌పై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. 'రెండేళ్ల తర్వాత కేసీఆర్ బయటకు వచ్చి తోలు తీస్తానంటున్నారు. కేసీఆర్‌వి సోయిలేని మాటలు.. స్థాయిలేని విమర్శలు. గతంలో నన్ను, నా కుటుంబాన్ని ఎన్నో రకాలుగా ఇబ్బందులు పెట్టారు. పగ సాధించడం మొదలుపెడితే రాష్ట్రానికి నష్టం జరుగుతుందని వదిలిపెట్టా. నేను ప్రమాణం చేసినప్పుడే కూలబడ్డారు.. ఇంతకంటే పెద్ద శిక్ష ఇంకేం ఉంటుంది. ఫాంహౌస్‌ను కేసీఆర్ బందీఖానాగా మార్చుకుని చుట్టూ పోలీసులున్నారు. చర్లపల్లికైనా, చంచల్‌గూడ జైలుకు పంపినా అదే పరిస్థితి ఉంటుంది కదా. నన్ను గెలకవద్దు.. మర్యాదగా ఉండదని మాట్లాడటం లేదు. నల్లమల నుంచి వచ్చి జడ్పీటీసీ, ఎమ్మెల్యే, ఎంపీ తర్వాత సీఎం అయ్యా అంటూ ఘాటైన విమర్శలు చేశారు. పాలమూరు రంగారెడ్డి, ఎస్ఎల్‌బిసి వంటి ప్రాజెక్టులను పండబెట్టిన ఘనుడవని విమర్శించారు. స్థిరాస్తి వ్యాపారం దందా చేస్తున్నానని కేసీఆర్ ఆరోపిస్తున్నారు. ఇదేం పాస్‌పోర్టు బ్రోకర్ వ్యవహారం కాదు. దుబాయ్ పంపుతామని ఎవరినీ మోసం చేయలేదు. రియల్ ఎస్టేట్

మిగతా 2 లో..

# గ్రామాల అభివృద్ధికి నడుం బిగించాలి

- ప్రజలకు ఉన్నతమైన, నాణ్యమైన సేవలు అందించాలి
- పార్టీలకు అతీతంగా గ్రామాలు అభివృద్ధి కావాలి
- కొడంగల్‌లో సర్పంచ్‌ల సన్మాన కార్యాక్రమంలో రేవంత్ వెల్లడి
- పెద్ద పంచాయితీలకు పది, చిన్నవాటికి 5 లక్షల నజరానా
- నేరుగా విడుదల చేస్తానని ముఖ్యమంత్రి ప్రకటన
- గ్రామాల అభివృద్ధితోనే దేశాభివృద్ధి సాధ్యమని సూచన
- కేంద్రం నుంచి మార్చిలోగా 3వేల కోట్లు వస్తాయని వెల్లడి



మహబూబ్‌నగర్,డిసెంబర్24(సాక్ష్యం): గ్రామాల అభివృద్ధికి కొత్త సర్పంచ్‌లు తమవంతుగా కృషి చేయాలని, వారికి ప్రభుత్వం తోడ్పాటుగా ఉంటుందని సిఎం రేంవత్ రెడ్డి అన్నారు. గ్రామాల అభివృద్ధి కోసం సర్పంచ్‌లకు నేరుగా నిధులు అందిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. కొడంగల్ నియోజకవర్గం పరిధిలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడిన సీఎం.. సర్పంచ్‌లకు శుభవార్త చెప్పారు. గ్రామాల అభివృద్ధి కోసం సర్పంచ్‌లకు నేరుగా నిధులు అందిస్తామని చెప్పారు. పెద్ద గ్రామాలకు రూ. 10 లక్షలు, చిన్న గ్రామాలకు రూ. 5 లక్షలు చొప్పున ఇస్తామన్నారు. సర్పంచ్‌లకు స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్ కింద నిధులు

మిగతా 2 లో..



## ఇస్రో మరో.. మైలురాయి

- బాహుబలి రాకెట్ ప్రయోజం విజయవంతం
- అమెరికా నమ్మకాన్ని నిలబెట్టామన్న ఇస్రో చైర్మన్
- ఇస్రో ప్రయోగంతో బలమైన పునాదులు
- అంతరిక్షంలో ప్రపంచసహకారంతో ముందుడుగు
- ఇస్రోకు ప్రధాని మోడీ అభినందనలు..
- చంద్రబాబు, లోకేశ్ అభినందన

3 లో



## మేడారం మహాజాతరకు ముమ్మరంగా ఏర్పాట్లు

- గద్దెలపై కొలువుదీరిన పగిడిద్దరాజు, గోవిందరాజులు
- సంప్రదాయ గిరిజన పద్ధతిలో పూజల నిర్వహణ
- కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి సీతక్క, అధికారులు

ములుగు,డిసెంబర్24(సాక్ష్యం): మేడారం మహాజాతర కోసం ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారంలో గద్దెలపై పగిడిద్దరాజు, గోవిందరాజులు కొలువుదీరారు. ఆదివాసీ సంప్రదాయాల ప్రకారం గోవిందరాజును బుధవారం ఉదయం 6 గంటలకు, పగిడిద్దరాజును 9.45 గంటలకు పూజారులు ప్రతిష్ఠించారు. ఈ కార్యక్రమంలో మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర్,

మిగతా 2 లో..






## పంచాయితీలకు వెంటనే నిధులు ఇవ్వాలి

- లేకుంటే రాష్ట్ర ప్రభుత్వం మెడుల వంచుతాం
- కేంద్ర మంత్రి బండి సంజయ్ హెచ్చరిక

కరీంనగర్,డిసెంబర్24(సాక్ష్యం): గ్రామ పంచాయతీలకు నెలరోజుల్లోగా నిధులు విడుదల చేయాలని.. లేకుంటే రాష్ట్ర ప్రభుత్వం మెడలు వంచుతామని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ హెచ్చరించారు. రెండేళ్లుగా రాష్ట్రంలోని పంచాయతీలకు నిధులు ఇవ్వలేదంటూ కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆయన మండిపడ్డారు. బుధవారం కరీంనగర్‌లో కేంద్ర మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ.. పంచాయితీలకు ఇచ్చిన నిధులన్నీ కేంద్రానివే అని స్పష్టం చేశారు. పంచాయతీలకు ఇచ్చిన నిధులపై శ్వేత పత్రం విడుదల చేయాలంటూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎన్నికల కోడ్ రాకముందే.. నిధులు కేటాయించాలని ఈ సందర్భంగా

మిగతా 3 లో..

## సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పారు



- రేవంత్ రెడ్డి ఊరూరా ప్రచారం చేసినా ఫలితం రాలే
- బిఆర్ఎస్ సర్పంచ్‌ల అభినందనలో హరీష్ రావు

మెదక్,డిసెంబర్24(సాక్ష్యం): సర్పంచ్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ దెబ్బకు సీఎం రేవంత్‌రెడ్డి ఎన్నికలంటేనే గడగడ వణుకుతున్నడని మాజీ మంత్రి

మిగతా 3 లో..

# సంపాదకీయం

## సేవ్ ఆరావళి కోసం ఉద్యమించాలి !

ఇప్పటికే ప్రకృతి విధ్వంసం యథేచ్ఛగా సాగుతోంది. దేశంలో ప్రకృతిని రక్షించాలన్న బాధ్యత ప్రభుత్వాలకు లేకుండా పోయింది. యధారాజా తథా ప్రజా అన్నట్లుగా ప్రజలు కూడా ఈ విధ్వంసంలో పాలుపంచుకుంటున్నారు. గ్రామాల్లో చెరువులు, కుంటలు, చిన్నచిన్న గుట్టలు మాయం అవుతున్నాయి. ఇసుకను తోడేస్తున్నారు. అడవులను ధ్వంసం చేస్తున్నారు. దీని ప్రభావంతో వాతావరణ మార్పులు తీవ్రంగా చోటుచేసుకుంటున్నాయి. దీనికతోడు విపరీతమైన ప్లాస్టిక్ ఎక్కడ పడితే అక్కడ గుట్టలుగా పేరుకుపోతోంది. చెరువులు, నదులు, సముద్రాలు కలుషితం అవుతున్నా ప్రభుత్వాల్లో చీమకుట్టినట్లుగా కూడా లేదు. దీంతో పర్యావరణంతో పాటు ప్రజల ఆరోగ్యం దెబ్బతింటున్నా కఠిన చర్యలు తీసుకోవడం లేదు. దీనికితోడు ప్రకృతి విధ్వంసం ఆపాల్సిన ప్రభుత్వాలు చోద్యం చూడడమే గాకుండా ప్రృకృతిని విధ్వంసం చేస్తున్నాయి. ఆంధ్రాలో సముద్రతీరంలో ఉన్న మడ అడువులను ధ్వసం చేశార. అలాగే రుషికొండను ధ్వంసం చేసి జగన్ విలాసవంతమైన భవనాలు కట్టుకున్నాడు. కొల్లేరు సరస్సు పూర్తిగా ధ్వంసం అయ్యింది. హైదరాబాద్ లో హుస్సేన్ సాగర్ కాలుష్య కాసారంగా మారింది. ఇవన్నీ కొన్ని మాత్రమే. ఎందరో ఆందోళనలు చేసినా, చిప్కో లాంటి ఉద్యమాలు వచ్చినా కదలిక రాకపోవడం దారుణం కాక మరోటి కాదు. కేరళ విలయం చూసిన తరవాత కూడా ప్రభుత్వాలు కళ్లు తెరవడం లేదు. ఉత్తరాఖండ్ విలయం చూసినా కొండలను విధ్వంసం చేయడం ఆపడం లేదు. తాజాగా ప్రకృతి నిర్మించిన రక్షణ కవచం ఆరావళి పర్వత శ్రేణులను కూడా విధ్వంసం చేసే కార్యక్రమం మొదలు కావడం ఈ దేశం చేసుకున్న దౌర్భాగ్యం తప్ప మరోటి కాదు. అటవీ, జల, ఖనిజ ఇతర సహజ వనరులను అందిస్తూ.. నాలుగు రాష్ట్రాల సామాజిక, ఆర్థిక ప్రగతికి దోహద పడుతున్న ఆరావళిలోని 90 శాతం ప్రాంతాలకు మైనింగ్, రియల్ ఎస్టేట్ ముప్పు పొంచి వుంది. దేశ రాజధాని ఢిల్లీతోపాటు హర్యానా, రాజస్థాన్, గుజరాత్ వరకూ దాదాపు 700 కిలోమీటర్ల మేర విస్తరించివున్న ఈ పర్వత శ్రేణి థార్ ఎడారి నుంచి వచ్చే ఇసుక, ధూళిని అడ్డుకోవడంలో కీలకమైనవని ఫారెస్ట్ సర్వీ ఆఫ్ ఇండియా నివేదిక స్పష్టం చేస్తోంది. యూరోపియన్ దేశాల్లో ప్రకృతిని రక్షించేందుకు పాటుపడుతుంటే, మనం మాత్రం విధ్వంస రచన చేస్తున్నాం. మైనింగ్, రియల్ ఎస్టేట్ వ్యాపారులకు దోచిపెట్టేందుకు కేంద్రం రంగం సిద్ధం చేస్తున్నట్లుగా వస్తున్న వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి.. వందల కోట్ల సంవత్సరాల క్రితం ఆవిర్భవించిన ప్రపంచంలోనే అతి పురాతన మడత పర్వత శ్రేణుల్లో ఒకటైన ఆరావళిని విధ్వంసం చేసుకోవ దమంటే మనదేశాన్ని మనం నాశనం చేసుకోవడమే. కూర్చున్న కొమ్మను నరుక్కోవడమే అవుతుంది. ఇక్కడ ఖనిజాల కోసం పర్వత శ్రేణులను ధ్వంసం చేసే యత్నాలు అడ్డుకోవాల్సిందే. ఇక్కడ తవ్వకాలకు ఆమోదం తెలపడం అంటే పర్యావరణానికి, జీవ కారుణ్యానికే కాదు.. మానవ మనుగడకే ప్రమాదకరంగా భావించాలి. సామాజిక మాధ్యమ వేదికల్లో ఉత్తరాదిన ప్రారంభమైన 'సేవ్ ఆరావళి క్యాంపెయిన్' రోజురోజు కూ దేశవ్యాప్తంగా విస్తరిస్తోంది. ఉత్తర భారతానికి పచ్చని పరుపులా ఉన్న ఆరావళిని కాపాడాలన్న హ్యాష్ ట్యాగ్‌లతో విద్యావంతులు, మేధావులు, పర్యావరణ వేత్తలు, నిపుణులు ముక్తకంఠంతో నినదిస్తున్నారు. అక్రమ మైనింగ్‌ను ఎలా చట్టబద్ధం చేస్తారని కేంద్రాన్ని నిలదీస్తున్నారు. పీపుల్ ఫర్ ఆరావళీస్' సంస్థ ఇచ్చిన నివేదిక ప్రకారం అనూహ్యంగా పెరిగిన పట్టణీకరణ, ఖనిజాన్వేషణలతో అడవుల్లో ముమ్మరంగా సాగుతున్న తవ్వకాలు, నివాస ప్రాంతాల విస్తరణ వల్ల హర్యానా, రాజస్థాన్‌లోని ఛార్ఖీ దాద్రి, భివాని జిల్లాల్లో పర్వతాలు ధ్వంసమై జీవవైవిధ్యం నాశనమైంది. ఒక్క రాజస్థాన్‌లోనే దాదాపు 25శాతం కొండలు హరించుకు పోయాయని 2018లోనే సుప్రీంకోర్టు నియమించిన కేంద్ర సాధికార సంఘం తేల్చిచెప్పింది. 25 వేలకుపైగా ఎకరాల్లో కొండలు కనుమరుగయ్యాయి. 2011-17 మధ్యలో ఆరావళి శ్రేణుల నుంచి 9.80 లక్షల టన్నుల ఖనిజ వనరులను అక్రమంగా తరలించారనేది కాగ్ నివేదిక తెలిపింది. మైనింగ్, రియల్ ఎస్టేట్ అక్రమాలపై నాలుగు వేలకుపైగా కేసులు న్యాయస్థానాల్లో మూలుగున్నాయి. హర్యానాలోని ఫరీదాబాద్ పరిసర ప్రాంతాల్లో ఖనిజ తవ్వకాలను 2002లోనూ, నాలుగు రాష్ట్రాల్లో తవ్వకాలను 2009లోనూ నిషేధిస్తూ సుప్రీంకోర్టు తీర్పులిచ్చినా అమలు చేసే బాధ్యతల నుంచి ప్రభుత్వాలు తప్పుకున్నాయి. పర్వతాల స్వరూపం మార్చకూడదన్న సుప్రీంకోర్టు తాజా ఆదేశాలు చుట్టూ మైనింగ్ జరుగుతుంటే ఎలా అమలవు తాయన్న ఆలోచన చేయడం లేదు. ఢిల్లీ నుంచి థార్ వరకూ ఎడారిగా మారుతుందని, భూగర్భ జలాలు అడుగంటతాయని, వాయు కాలుష్యంతో ఢిల్లీసహా ఆయా రాష్ట్రాల నుంచి వలస పోవాల్సిన దుస్థితి ఏర్పడుతుందంటున్న పర్యావరణవేత్తల హెచ్చరికలు పాలకుల చెవికెక్కడం లేదు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా జూన్ 5న 'ఆరావళి గ్రీన్‌వాల్ ప్రాజెక్టు'ను ప్రారంభించిన ప్రధాని ఢిల్లీ నుంచి గుజరాత్ వరకూ అడవులు పెంచడమే లక్ష్యమన్నారు. వేలాది ఏళ్ళుగా పర్యావరణానికి పెట్టని కోటగా ఉన్న ఆరావళిని కాపాడుకోవడం, భవిష్యత్ తరాలకు భద్రంగా అప్పగించడం, 'సేవ్ ఆరావళి'కి మద్దతు పలకడం మనందరి బాధ్యత. మన రాష్ట్రంలోనూ లేటరైట్, బాక్సైట్ తదితర విలువైన ఖనిజాలను తవ్వి కార్పొరేట్లకు కట్టబెట్టేందుకు అత్యుత్సాహం చూపే పర్యావరణ వినాశక చర్యలకు అడ్డుకట్ట పడాలి. పర్యావరణ విధ్వంసం చేసే ఎలాంటి చర్యలనైనా ప్రజలు ప్రతిఘటించాలి. మనకెందుకులే అనుకుంటే రేపటి మనతరం అంతం కావడం ఖాయం.



# అధికారం దక్కనివ్వా

మొదటిపేజీ తరువాయి..

వ్యాపారంతో రాష్ట్రానికి ఆదాయం వస్తుంది. మరో వైపు.. హైదరాబాద్‌లో స్థిరాస్తి వ్యాపారం పడిపోయిందని కేటీఆర్ చెబుతున్నారు. కక్ష సాధింపు రాజకీయాలు చేయం.. ఎవరి పాపాన వారు పోతారని వదిలేశాం. మైకు ముందుకు రావట్లేదు.. దాక్కున్నానని కేటీఆర్ ఆరోపిస్తున్నారు. నువ్వెంత.. నీ స్థాయి ఎంత? తండ్రి పేరు చెప్పుకొని బతుకుతున్నావు. ఏపీలో చదువుకున్న కేటీఆర్‌కు తెలంగాణ గురించి ఏం తెలుసు? మా ఊరికొస్తావా? మీ ఊరికి రావాలా? ఎవరు భయపడుతున్నారో తెలుస్తుంది. గజ్వేల్‌లో లక్షలాది మంది కార్యకర్తలతో నిరసన చేపడితో పాతాళానికి వెళ్లారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో 119 సీట్లు అయితే.. 2/3 వంతు మెజార్టీతో 80కి పైగా సీట్లతో మళ్లీ మేమే అధికారంలోకి వస్తాం. ఒకవేళ 153 సీట్లయితే.. 100కి పైగా స్థానాల్లో విజయం సాధించి రెండో సారి ప్రజా ప్రభుత్వం ఏర్పాటు చేస్తాం. కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు రాసి పెట్టుకోండి.. ఇదే నా సవాల్. నేను రాజకీయం చేసినంత కాలం కాలకూట విషం లాంటి కేసీఆర్ కుటుంబాన్ని అధికారంలోకి రానివ్వను.. ఇదే నా శపథం. కొడంగల్ బిడ్డగా ఈ గడ్డపై నుంచి శపథం చేస్తున్నా. నేను రాజకీయాల్లో ఉన్నంత కాలం... వచ్చే ఎన్నికల్లో కేసీఆర్ కుటుంబానికి అధికారమనేది కల. భారత రాష్ట్ర సమితి, కేసీఆర్ చరిత్ర ఖతమే. మీ పార్టీకి, మీకు భవిష్యత్తు లేదు. బీఆర్ఎస్, కేసీఆర్ గతమే.. తెలంగాణ భవిష్యత్తు కాంగ్రెస్. గత చరిత్రతో ఒరిగేదేమీ లేదని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఓడించాం. పార్లమెంట్ ఎన్నికల్లో గుండు సున్నా ఇచ్చాం. కంటోన్మెంట్‌లో బండకేసి కొట్టాం. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో బోరబండలో బండ కింద పాతిపెట్టినం. 12,726 పంచాయతీల్లో 8,335 మంది సర్పంచ్‌లను గెలిపించుకున్నాం. ఇన్ని సార్లు ఓడించినా.. ఇంకా నాదే పైచేయి అంటారా? 2029 అసెంబ్లీ ఎన్నికల్లో తేల్చుకుందాం రండి. ఇప్పటికైనా కేసీఆర్ వయసును గౌరవిస్తాం. ఈనెల 29 నుంచి అసెంబ్లీ సమావేశాలు జరగబోతున్నాయి. మీరు చెప్పిన అన్ని అంశాలపై చర్చిద్దాం రండి. అసెంబ్లీలో చర్చించకుండా ఫాంహౌస్‌లో నిద్రపోయి.. ఖాళీగా ఉన్నప్పుడు పార్టీ ఆఫీసుకు వచ్చి ప్రెస్‌మీట్‌లు పెట్టడం కాదు. నిజమైన చర్చ అసెంబ్లీలో చేద్దాం.. ఎవరు ఏం మాట్లాడుతున్నారో ప్రజలు వింటారని కేసీఆర్ , ఆయన కుటుంబంపై నిప్పులు చెరిగారు. అత్యంత ఘాటైన పదజాలంతో విరుచుకుపడిన సీఎం, తనను , తన కుటుంబాన్ని గతంలో కేసీఆర్ వేధించారని, జైల్లో పెట్టి ఇబ్బందులకు గురిచేశారని గుర్తు చేసుకున్నారు. ఆయన చేసిన పాపాలే ఆయనను వెంటాడుతున్నాయి. జైల్లో పెట్టి ప్రభుత్వ ఖర్చుతో ఆయనకు తిండి పెట్టడం ఎందుకని నేను ఒక్క కేసు కూడా పెట్టకుండా వదిలేశాను. కానీ ఇప్పుడు సోయి లేకుండా మాట్లాడుతూ తోలు తీస్తా అని స్థాయి లేని మాటలు మాట్లాడుతున్నారని రేవంత్ రెడ్డి మండిపడ్డారు. కేసీఆర్ వ్యాఖ్యలకు ప్రతిసవాల్ విసురుతూ, 'రా.. నీ చింతమడకకు రమ్మంటావా లేక కొడంగల్ వస్తావా? ఎక్కడైనా తేల్చుకుందాం. మటన్ కొట్టు మస్తాన్ దగ్గర పొట్టేలును కోసిన తర్వాత తోలు తీసే పని కేసీఆర్‌కు ఇమ్మని చెప్పాను. సాయంత్రం వెళ్లేటప్పుడు దావత్ కోసం ముక్కో బొక్కో ఇచ్చి పంపమని సూచించాను. నన్ను గెలికితే నేను మాట్లాడటం మొదలుపెడితే నువ్వు ఉరి వేసుకుని చస్తావు. మల్లన్న సాగర్‌లో పడి చావాల్సిందే అని అన్నారు. ఆస్తిలో వాటా ఇవ్వాల్సి వస్తుందనే భయంతో సొంత బిడ్డను, అల్లుడిని వెళ్లగొట్టాడని, సొంత చెల్లెలిని పండుగకు కూడా ఇంటికి పిలవలేని వ్యక్తి తన గురించి మాట్లాడటం హాస్యాస్పదమని ఎద్దేవా చేశారు. 'పిడకల మూతి బోడిలింగం లాంటి కేటీఆర్, నువ్వు, నీ జాతి అంతా వచ్చినా నేను భయపడను. మీ రాజకీయం ఏంటో చూపిస్తా, రాసి పెట్టుకో' అని సవాల్ విసిరారు. సమావేశంలో పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి, మంత్రి వాకిటి శ్రీహరి , ఇతర ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

## నీటి ద్రోహంపై జవాబు చెప్పలేక నికృష్టపు మాటలు

మొదటిపేజీ తరువాయి..

మాటలు మాట్లాడుతున్నారని 'ఎక్స్' వేదికగా ధ్వజమెత్తారు. 'జల హక్కులను కాపాడటం రేవంత్‌రెడ్డికి చేతకాదు. పాలమూరు ప్రాజెక్టు గొంతుకోసి.. సొంత జిల్లానే దగా చేస్తున్నారు. తెలంగాణ సోయిలేని.. రాష్ట్ర ప్రయోజనాలు రక్షించలేని వ్యక్తి రేవంత్‌రెడ్డి. శాసన సభలో.. జనసభలో ప్రతిచోటా కాంగ్రెస్ జలద్రోహాన్ని ఎండగడతాం. జనం అన్నీ గమనిస్తున్నారు.. సందర్భం వచ్చినప్పుడు తొక్కి నారతీస్తారు' అని కేటీఆర్ అన్నారు. రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో 750 మందికి పైగా రైతులు మరణించినా సీఎం రేవంత్ రెడ్డికి కనీసం చీమ కుట్టినట్టు కూడా లేదని కేటీఆర్ విమర్శించారు. పంట కొనే దిక్కులేక కొనుగోలు కేంద్రం వద్దే జమ్మన్న అనే రైతు గుండెపోటుతో కుప్పకూలి మరణించడం అత్యంత బాధాకరమని పేర్కొన్నారు. గద్వాల జిల్లా మానవపాడు మండలంలోని కలుకుంట్ల మొక్కజొన్న కేంద్రం వద్ద జరిగిన ఈ ఘటనకు పూర్తి బాధ్యత ముఖ్యమంత్రిదే అని చెప్పారు. నాలుగు రోజులుగా పడిగాపులు పడుతున్నా కూడా మొక్కజొన్న పంట కొనకుండా కాంగ్రెస్ సర్కారు అన్నదాత నిండు ప్రాణాన్ని బలితీసుకుందన్నారు. ఓ వైపు పెట్టుబడి సాయం అందక అప్పుల పాలై రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, మరోవైపు భారీ వర్షాలతో పంట నష్టపోయినా కూడా కనీసం పరిహారం అందక కౌలు రైతులు సైతం బలవన్మరణాలకు పాల్పడుతున్నారని చెప్పారు. ఇంకోవైపు పనికిరాని యాప్‌లతో యూరియా అందక అన్నదాతలు మళ్లీ ఈ సీజన్‌లోనూ అష్టకష్టాలు పడుతున్నారన్నారు. దేళ్లపాటు సంతోషంగా సాగిన సాగును కన్నీటి సేద్యంగా మార్చి.. వ్యవసాయ రంగాన్ని పూర్తిగా సంక్షోభంలోకి నెట్టిన ఈ పాపం ఊరికే పోదని చెప్పారు. కొనుగోలు కేంద్రాల వద్ద పడిగాపులు పడుతున్న రైతుల కష్టాలు తీర్చేందుకు ఇప్పటికైనా రేవంత్ సర్కార్ మొద్దు నిద్ర వీడాలని అన్నారు. ముఖ్యమంత్రి నిర్వాకంతో ఇవాళ గుండె పగిలి మరణించిన జమ్మన్న కుటుంబానికి రూ.25లక్షల పరిహారం అందిచాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.

## తెలుగు రాష్ట్రాల్లో చలి కొరికేస్తోంది

మొదటిపేజీ తరువాయి..

పెచ్చు మీరి విలయతాండవం చేస్తున్నాయి. జలుబు, దగ్గు, జ్వరాలతో జనం అల్లాడిపోతున్నారు. రాత్రి పూట పరిస్థితి దారుణంగా తయారు అవుతోంది. ఉష్ణోగ్రతలు అత్యల్పంగా 3 డిగ్రీల సెల్సియస్‌కు పడిపోతున్నాయి. రానున్న రోజుల్లో చలి తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ శాఖ తెలిపింది. మరో రెండు, మూడు రోజులు అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదు అవుతాయని వెల్లడించింది. తెలంగాణలోని అదిలాబాద్, కొమరం భీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, వరంగల్, హనుమకొండ, జనగాం, సిద్దిపేట, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. ఈ నెల 26వ తేదీ వరకు పలు జిల్లాల్లో 5 నుంచి 10 డిగ్రీల సెల్సియస్ మధ్య కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదు అవుతాయని తెలిపింది. గత కొన్ని రోజుల నుంచి హైదరాబాద్‌లో సింగిల్ డిజిట్ ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. 8 నుంచి 13 డిగ్రీల సెల్సియస్ మధ్య ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. పటాన్ చెరులో 8.4, రాజేంద్ర నగర్‌లో 9.5, హయత్ నగర్‌లో 11.6, బేగంపేటలో 12.7 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. సాయంత్రం 5 గంటల నుంచి మొదలైతే.. మరుసటి రోజు ఉదయం 10 గంటల వరకు కూడా చలి తగ్గటం లేదు. ఆంధ్రప్రదేశ్‌లోనూ చలి తీవ్రత ఎక్కువగా ఉంటోంది. మరీ ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతాల్లో అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. అరకు, పాడేరు, చింతపల్లిలో 5 డిగ్రీల కంటే తక్కువ ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. ఉదయం పూట మంచు భారీగా కురుస్తోంది. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

# మేడారం మహాజాతరకు ముమ్మరంగా ఏర్పాట్లు

మొదటిపేజీ తరువాయి..

ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్, జాతర కార్యనిర్వహణాధికారి వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భక్తులను గద్దెల ప్రాంగణంలోకి రానివ్వకుండా భద్రత ఏర్పాట్లు చేపట్టారు. సమ్మక్క సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజు పూజారులు కుటుంబాలతోపాటు హాజరై పూజా కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించారు. మేడారం జాతర వచ్చే ఏడాది జనవరి 28 నుంచి 31 వరకు జరుగనుంది. దీనికి తెలంగాణతోపాటు చుట్టుపక్కల ఉండే రాష్ట్రాలనుంచి కోటి మందికిపైగా భక్తులు తరలి వస్తారని అంచనా. ఈ సారిగా నూతనంగా నిర్మించిన గద్దెలపై సమ్మక్క, సారలమ్మతోపాటు పగిడిద్ద రాజు, గోవిందరాజులను కొలువుదీర్చుతున్నారు. జాతర ప్రాంగణాన్ని చారిత్రక కట్టడాల మాదిరిగా పటిష్ఠంగా ఉండేలా రాతితో పునర్నిర్మిస్తున్నారు. 46 పిల్లర్లతో 271 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఈ ప్రాకారం ఉండనుంది. దాని మధ్య 40 అడుగుల వెడల్పుతో మూడు, 30 అడుగుల వెడల్పుతో ఐదు స్వాగత తోరణాలు ఏర్పాటు చేస్తున్నారు. గ్దదెల ప్రాంగణానికి ఎదుట 50 అడుగుల వెడల్పు ప్రధాన స్వాగత తోరణం ఉంటుంది. పగిడిద్దరాజు, గోవిందరాజు గ్దదెలను సమ్మక్క-సారలమ్మ గ్దదెలు ఉండే వరుసలోకి మార్చారు. ఈ ఏర్పాటు ద్వారా భక్తులంతా ఒక వరుసలో దర్శనానికి వెళ్లేందుకు వీలు కలుగనుంది. వృత్తాకారంలో ఉండే గ్దదెల చుట్టూ 8 స్తంభాలు ఉంటాయి. వాటి మధ్యలో వెదురు బొంగులతో డెకరేషన్ చేస్తారు.

## గుజరాత్ నుంచి తీసుకు వచ్చి పిల్లల విక్రయం

మొదటిపేజీ తరువాయి..

పిల్లలను అమ్మిన ముఠాను సైబరాబాద్ ఎస్వోటీ పోలీసులు పట్టుకున్నారు. పక్కా ప్రణాళికతో శిశువులను విక్రయిస్తున్న 12 మందిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వీరంతా నగరంలోని ఎనిమిది ఆస్పత్రులకు ఏజెంట్లగా పనిచేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. ఈ ముఠా నుంచి ఇద్దరు బాలలను ఎస్వోటీ పోలీసులు కాపాడారు. అంతే కాకుండా ఒక్కొక్క శిశువు అమ్మకం వెనకాల 15 లక్షల రూపాయల లావాదేవీలు జరిగినట్లు పోలీసుల విచారణలో బయటపడింది.



## నేను కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నా

మొదటిపేజీ తరువాయి..

చేస్తా.. కాంగ్రెస్ పథకాలను వివరిస్తా అని దానం నాగేందర్ తెలిపారు. బీఆర్ఎస్ పార్టీలో గెలిచిన 10 మంది ఫిరాయింపు ఎమ్మెల్యేలపై అనర్హత వేటు దిశగా గులాబీ పార్టీ పోరాటం చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఫిరాయింపు ఎమ్మెల్యేలు అందరూ తాము బీఆర్ఎస్ పార్టీలోనే ఉన్నామని చెబుతున్నారు. ఈ క్రమంలో దానం నాగేందర్ మాత్రం తాను కాంగ్రెస్‌లో ఉన్నానని ఒప్పకున్నారు.

## పేరు మార్పు

నేను సిహెచ్. అపర్ణ, తండ్రి పేరు: సిహెచ్. గోపాలకృష్ణ శర్మ, ఇ- 38, 39, ఫ్లాట్ నెం. 401, జై రెసిడెన్సీ, రోడ్ నం. 13ఎ, పంచవటి కాలనీ, మణికొండ, రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్, తెలంగాణ-500 089. నా పేరును సిహెచ్. అపర్ణ నుండి చన్నావఝ్ఝల అపర్ణగా మార్చుకున్నాను. ఇకపై అన్నీ అధికారిక మరియు చట్టపరమైన అవసరాల కోసం చన్నావఝ్ఝల అపర్ణగా పిలువబడతాను.

## గ్రామాల అభివృద్ధికి నడుం బిగించాలి

మొదటిపేజీ తరువాయి..

ఇస్తామని సీఎం తెలిపారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలకు సంబంధం లేకుండా నిధులు ఇస్తామని తెలిపారు. అలాగే గ్రామాల్లో అర్హులందరికీ రేషన్ కార్డులు జారీ చేస్తాని సీఎం ప్రకటించారు. కేంద్రం నుంచి 3వేల కోట్లు రావాల్సి ఉందని, మార్చిలోగా వాటిని తెచ్చే బాధ్యత తనదని, వాటిని నేరుగా గ్రామాలకు అందచేస్తామని అన్నారు.
ఈ నిధులతో గ్రామాల్లో పనులు మొదలు పెట్టాలన్నారు. మీ సహకారం వల్లే నేను ఇంతటివాడిని అయ్యాను. 2009 నుంచి నన్ను మీ భుజాలపై మోశారు. కొడంగల్‌ను దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దుతా. గ్రామాలు బాగుంటేనే దేశం బాగుంటుంది. గ్రామాల్లో వివక్ష లేకుండా పరిపాలన సాగాలి. పార్టీలు.. పంతాలకు పోకుండా కలిసికట్టుగా పనిచేయాలి. గ్రామాల అభివృద్ధికి పాటుపడేలా సర్పంచ్‌లు ఉండాలి. ప్రజలకు ఉన్నతమైన, నాణ్యమైన సేవలు అందించాలి. పార్టీలకు అతీతంగా గ్రామాలు అభివృద్ధి కావాలని నూతన సర్పంచ్‌లకు సీఎం రేవంత్ సూచించారు. నూతన సంవత్సరంలో గ్రామాలకు ప్రత్యేక అభివృద్ధి నిధులు మంజూరు చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. పంచాయతీలకు యథావిధిగా వచ్చే నిధులు కాకుండా చిన్న గ్రామాలకు రూ.5లక్షలు, పెద్ద గ్రామాలకు రూ.10లక్షలు చొప్పున ముఖ్యమంత్రి నిధి నుంచి ప్రత్యేక అభివృద్ధి నిధులు కేటాయిస్తామని ప్రకటించారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన మాట నిలబెట్టు కునేందుకు గ్రామాల్లో సదుపాయాల కోసం ప్రణాళికలు సిద్ధం చేయాలని సర్పంచ్‌లకు సూచించారు. గ్రామాల్లో దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి ప్రత్యేక అభివృద్ధి నిధులు ఉపయోగించాలన్నారు. కొడంగల్ నియోజకవర్గాన్ని దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దుతాం. ప్రతి గ్రామం, తండాకు రోడ్లు పూర్తి చేస్తాం. గుడి, బడి, తాగునీరు, పేదలకు ఇళ్లు,



రేషన్ కార్డులు అందిస్తాం. నిరుద్యోగుల కోసం ఇండస్ట్రియల్ పార్కును అభివృద్ధి చేస్తాం. నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లు.. గ్రామాల్లో ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకునేలా ప్రజా సేవ చేయాలి. దేశ పునాదులు గ్రామాల్లో ఉన్నాయని గాంధీజీ చెప్పారు. గ్రామాలు అభివృద్ధి చెందినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుంది. పేదలకు పథకాలు చేరినప్పుడే నిజమైన పాలన అందుబాటులోకి వస్తుంది. కొడంగల్‌ను ఆదర్శ నియోజకవర్గంగా నిలబెట్టిన నాయకులను అభినందిస్తున్నా. ఇక్కడి సమస్యల పరిష్కారానికి మా సోదరుడు తిరుపతిరెడ్డిని అందుబాటులో ఉంచా. ఎన్నికలు ముగిశాయి.. ఇక ఎలాంటి రాజకీయాలు లేవు. ఎన్నికల్లో పోటీ చేసినప్పుడే పార్టీలు, పంథాలు ఉండాలి. రాష్ట్రానికి నాయకత్వ వహిస్తున్న మనం అందరినీ కలుపుకొని పోదాం అని అన్నారు. నియోజకవర్గంలోని గ్రామాలు, తండాల్లో ఎలాంటి సమస్యలు ఉండకూడదని సీఎం అన్నారు. కార్యక్రమంలో మంత్రి వాకిటి శ్రీహరి, స్థానిక ఎమ్మెల్యేలు, అధికారులు పాల్గొన్నారు.


BAJAJ FINANCE

## బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిష్టర్డ్ ఆఫీస్: బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్, C/o బజాజ్ ఆటో లిమిటెడ్ కాంప్లెక్స్ ముంబాయి పుణే రోడ్ ఆకుర్తి పుణే 411035
బ్రాంచ్ చిరునామా: 1) బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్ 2వ అంతస్తు సెంట్రల్ బ్యాంక్ పైన 8 477 నుండి 483 మెయిన్ రోడ్ మంచిర్యాల్ 504208 తెలంగాణ, 2) బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్, 3-96/2, అభినయ్ ఏజెన్సీ మెహర్ కాంప్లెక్స్, అల్మాజీపూర్ ఎల్లారెడ్డి మెయిన్ రోడ్ తెలంగాణా ఎల్లారెడ్డి తెలంగాణ 503122

### స్వాధీనతా నోటీసు (స్థిరాస్తి కోసం)

(సెక్యూరిటీ ఇంట్రెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002 లోని రూల్ 8(1)తో చదివిన అనుబంధం IV ప్రకారం)

దిగువ సంతకందారు బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్ (BFL) యొక్క అధీకృత అధికారిగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్స్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 లోని నిబంధనల ప్రకారం మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 3 తో చదివిన సెక్షన్ 13(12) కింద ఇవ్వబడిన అధికారాలను వినియోగించుకుంటూ, **రిజిష్టర్డ్ పోస్ట్ ("నోటీసు") ద్వారా** డిమాండ్ జారీ చేయబడింది, దిగువ పేర్కొన్న రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు నోటీసు అందిన తేదీ నుండి 60 రోజుల వ్యవధిలోపు నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించాలని కోరడం జరిగింది.
క్రింద పేర్కొన్న రుణగ్రహీతలు/తనఖాదారులు/హామీదారులు చెప్పిన మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని నిబంధన 8తో పాటు చెప్పబడిన చట్టంలోని సెక్షన్ 13(4) కింద ఇవ్వబడిన అధికారాలను వినియోగించుకుని క్రింద వివరించిన ఆస్తిని **భౌతిక స్వాధీనం** చేసుకున్నారని రుణగ్రహీతలు/తనఖాదారులు/హామీదారులు మరియు ప్రజలకు నోటీసు ఇవ్వబడింది. ముఖ్యంగా రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజలు పేర్కొన్న ఆస్తితో వ్యవహరించవద్దని ఇందుమూలంగా హెచ్చరిస్తున్నారు మరియు ఈ ఆస్తితో ఏదైనా లావాదేవీ ఇక్కడ క్రింద పేర్కొన్న మొత్తానికి ఒప్పంద రేటు ప్రకారం దానిపై వడ్డీతో సహా బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్ ఛార్జీకి లోబడి ఉంటుంది. **సెక్యూర్డ్ ఆస్తులను తిరిగి పొందేందుకు అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలపై రుణగ్రహీత దృష్టికి తేవడం జరిగింది.**

| నం | లోన్ అకౌంట్ నం. / రుణగ్రహీత(లు) తనఖాదారు(లు) గ్యారెంటర్(లు) పేరు | షెడ్యూల్ ప్రాపర్టీ యొక్క వివరణ | నోటీసు తేదీ U/s.13(2) మరియుU/s.13(2) నోటీసు అమౌంట్ మరియు స్వాధీనత తేదీ |
|---|---|---|---|
| 1 | **LAN: P544PBL10885891** **1.ఉమర్ ఆటో స్టోర్ అండ్ టూ వీలర్ దాని ప్రొప్రైటర్ ద్వారా మొహమ్మద్ ఇంతియాజ్ హుస్సేన్** R/o. 11-239/1 RBHV స్కూల్ ఎదురుగా చెన్నూర్ రోడ్ మంచిర్యాల హైదరాబాద్ తెలంగాణ 504208 కాంటాక్ట్: 9866548749 ఇమెయిల్ ఐడి: mdimtiyazhussain4@gmail.com ఇక్కడ కూడా R/o. బ్లాక్ నెం. 20 హెచ్ నెం. 20-656/ఎ/1 (కొత్త) 20-656 ((పాత) సర్వే నెం. 746/3/2 కోడ్ నెం. 83 గర్మిల్ల గ్రామం మంచిర్యాల మున్సిపాలిటీ మండలం మంచిర్యాల జిల్లా 504208 కాంటాక్ట్: 9866548749 ఇమెయిల్ ఐడి: mdimtiyazhussain4@gmail.com **2.అర్షియా అంజుమ్ భర్త మొహమ్మద్ ఇంతియాజ్ హుస్సేన్** R/o. 20-656/A/1 పాత గర్మిళ్ల మంచిర్యాల మున్సిపాలిటీ మంచిర్యాల జిల్లా హైదరాబాద్ తెలంగాణ 504208కాంటాక్ట్: 7680094020 ఇమెయిల్ ఐడి: mdimtiyazhussain4@gmail.com ఇక్కడ కూడా R/o 20-322 గర్మిళ్ల మంచిర్యాల ఆదిలాబాద్ ఆంధ్రప్రదేశ్ 504208 కాంటాక్ట్: 9866548749 ఇమెయిల్ ఐడి: mdimtiyazhussain4@gmail.com **3.మహ్మద్ ఇంతియాజ్ హుస్సేన్ తండ్రి ముంతాజ్ హుస్సేన్ మొహమ్మద్** R/o. 20-656/A/1 పాత గర్మిళ్ల మంచిర్యాల మున్సిపాలిటీ మంచిర్యాల జిల్లా హైదరాబాద్ తెలంగాణ 504208 కాంటాక్ట్: 9866548749 ఇమెయిల్- ఐడి: mdimtiyazhussain4@gmail.com | మంచిర్యాల మున్సిపాలిటీ మరియు మండలం, మంచిర్యాల జిల్లా 504208, గర్మిల్ల గ్రామంలోని సర్వే నెం. 746/3/2, కోడ్ నెం. 83లో ఉన్న బ్లాక్ నెం. 20, ఇంటి నెం. 20-656/A/1 (కొత్త) 20-656 (పాత) యొక్క యావత్తు అలాగే ఉమ్మడి ప్రాంతాలలో దామాషా వాటాతో సహా (విస్తీర్ణం 121.27 చదరపు గజాలు). **సరిహద్దులు: తూర్పు:** వేముల లింగయ్య గారి భూమి; **పడమర:** విక్రేత యొక్క ఇంటి నెం. 20-656; **ఉత్తరం:** 10 అడుగుల రహదారి; **దక్షిణం:** మెడివెల్లి మల్లయ్య ఖాళీ స్థలం. | 16.09.2025 ---------- రూ.30,72,909/- (రూపాయలు ముప్పై లక్షల డెబ్బై రెండు వేల తొమ్మిది వందల తొమ్మిది మాత్రమే) ---------- 23.12.2025న మ॥ 02:00 నుండి మ॥ 03:00 వరకు |
| 2 | **LAN: P23ZPBL6009328** **1.శ్రీ గురు కమ్యూనికేషన్స్ దాని ప్రొప్రైటర్ ద్వారా చేతన్ కుమార్ సింగే వార్,** R/o. HP పెట్రోల్ బంక్ ఎదురుగా 15-62/1 కొత్త బస్టాండ్ బిచ్కుంద నిజామాబాద్ తెలంగాణ 503306 కాంటాక్ట్: 8074478558 ఇమెయిల్- ఐడి: chetan@gmail.com ఇక్కడ కూడా R/o.H No 6-11/2N1 బిచ్కుంద మండల్, బిచ్కుంద నిజామాబాద్ తెలంగాణ 503306, కాంటాక్ట్: 8074478558 ఇమెయిల్ ఐడి: chetankumar7428@gmail.com **2.సింగే వర్ సుశీల భర్త సింగే వర్ గంగాదర్,** R/o. H No 6-11/2/D బిచ్కుంద మండల్, బిచ్కుంద నిజామాబాద్ తెలంగాణ 503306 కాంటాక్ట్: 9948512567 ఇమెయిల్ ఐడి: chetankumar7428egmail.com ఇక్కడ కూడా R/o.H No 6-11/2N1 బిచ్కుంద మండల్, బిచ్కుంద నిజామాబాద్ తెలంగాణ 503306 కాంటాక్ట్: 8074478558 ఇమెయిల్ ఐడి: chetankumar7428@gmail.com **3.సింగేవర్ శ్వేత భర్త సింగే వర్ చేతన్ కుమార్,** R/o. H No 6-11/2/D బిచ్కుంద మండల్, బిచ్కుంద నిజామాబాద్ తెలంగాణ 503306 కాంటాక్ట్: 9948309328 ఇమెయిల్ ఐడి: chetankumar7428@gnnail.com | బిచ్కుంద గ్రామం & మండలం, నిజామాబాద్ 503306 రాజుల రోడ్డులో ఉన్న సర్వే నెం. 1107/Eలోని ఓపెన్ ప్లాట్ నెం. 17 మరియు 18లో గల ప్రస్తుత ఆర్‌సిసి రూఫ్ భవనం, సాధారణ ప్రాంతాలలో దామాషా వాటాతో సహా (విస్తీర్ణం 218 చదరపు గజాలు). **సరిహద్దులు: తూర్పు:** ప్లాట్ నెం. 14 & 15; **పశ్చిమం:** 12-0 వైడ్ రోడ్డు; **ఉత్తరం:** ప్లాట్ నెం. 19; **దక్షిణం:** 12-0 వైడ్ రోడ్డు. | 14.10.2025 ---------- రూ.3692247/- (రూపాయలు ముప్పై ఆరు లక్షల తొంభై రెండు వేల రెండు వందల నలభై ఏడు మాత్రమే) ---------- 24.12.2025న ఉ॥ 11:00 నుండి మ॥ 12:00 వరకు |

తేదీ: 24.12.2025, ప్రదేశం: తెలంగాణ — బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్ కోసం, అధీకృత అధికారి

## రెండు లారీల పీడిఎస్ బియ్యాన్ని పట్టుకున్న పోలీసులు

- 16 లక్షల విలువగల 370 క్వింటాళ్ల బియ్యం తరలిస్తున్న రెండు లారీలు సీజ్
- కేసులు నమోదు డ్రైవర్లను రిమాండ్‌కు తరలింపు
- మీడియాకు వెల్లడించిన ఎస్సై దూలం పవన్ కుమార్



పాలకుర్తి డిసెంబర్ 24 (సాక్ష్యం):- పట్టణంలోని వల్మిడి దారి ముఖ్య కూడలి వద్ద ఈ నెల 22వ తేదిన పాలకుర్తి పోలీసుల బృందం ఎస్సై దూలం పవన్ కుమార్ నేతృత్వంలో నమ్మదగిన సమాచారం మేరకు వాహనాలను తనిఖీ చేస్తుండగా ఎ.పి 16 టి వై 1688, ఏం.పి 28 టి.ఎ 7432 నెంబర్ లు గల రెండు లారీలలో అనుమానాస్పదంగా బియ్యం రవాణా చేస్తుండగా పట్టుకున్నారు. అనంతరం సివిల్ సప్లై డిప్యూటీ తహసీల్దార్ కు అప్పగించి వాటి నమూనాలను పరీక్షల నిమిత్తం ప్రయోగశాలకు పంపగా అవి ప్రభుత్వం సరఫరా చేసే పీడీఎస్ బియ్యం అని నిర్ధారణ కావడంతో సివిల్ సప్లై డిప్యూటీ తహసీల్దార్ ఫిర్యాదు మేరకు సదరు జార ఒడ్ కు చెందిన లారీ డ్రైవర్ లపై , ఐతే కృష్ణ, ఐతే శ్రీకాంత్ హైదరాబాద్ కు చెందిన వ్యక్తుల పై కేసు నమోదు చేసి బుధవారం డ్రైవర్లను రిమాండ్ కు పంపించామని ఎస్సై దూలం పవన్ కుమార్ తెలిపారు. పరారీ లో ఉన్న ఐతే కృష్ణ, ఐతే శ్రీకాంత్ లు ఖమ్మం జిల్లా మధిర నుండి మహారాష్ట్రకు బియ్యం తరలిస్తున్నారని, పట్టుకున్న మొత్తం పీడీఎస్ బియ్యం 370 క్వింటాళ్ళు వాటి విలువ సుమారు 16 లక్షలు ఉంటుందని త్వరలోనే పరారీలో ఉన్న నిందితులను పట్టుకుంటామని తెలిపారు.

## జిల్లాలో మెరుగైన వైద్య సేవలు: కలెక్టర్

- తాసిల్దార్ కార్యాలయంలో రికార్డులు,
రిజిస్టర్లు మైంటైన్ చేయడంలో సిబ్బందికి అవగాహన అవసరం





మెదక్ జిల్లా ప్రతినిధి ( సాక్ష్యం న్యూస్) 24 డిసెంబర్ పశు వైద్య సేవలు విస్తృత పరచాలి. చేగుంట మండలంలో సుడిగాలి పర్యటనలో కలెక్టర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పశు వైద్యశాలను తాసిల్దార్ కార్యాలయాన్ని పరిశీలించి పలు సూచనలు చేసిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మెదక్ జిల్లాలో గతంలో కంటే భిన్నంగా ప్రభుత్వ వైద్య సేవలు మెరుగుపడినవని, తాసిల్దార్ కార్యాలయంలో రికార్డులు భద్రపరచడంలో, రిజిస్టర్ల నిర్వహణలో సిబ్బందికి అవగాహన అవసరమని, మండలంలో పశు వైద్య సేవలు విస్తృత పరచాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. చేగుంట మండలంలో విస్తృతంగా పరిశీలించిన కలెక్టర్ ముందుగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించి ప్రజలకు అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. తప్పనిసరిగా సిబ్బంది సమయపాలన పాటించి రోగులకు వైద్య సేవలు అందించాలని విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టరేట్ కార్యాలయంలో సీసీటీవీ కెమెరాల ద్వారా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పనితీరును పర్యవేక్షించడం జరుగుతుందని ప్రజలందరూ సహకరించి ప్రభుత్వ వైద్య సేవలను వినియోగించుకోవాలని సూచించారు అనంతరం తాసిల్దార్ కార్యాలయాన్ని పరిశీలించి రికార్డు రూమ్లో భద్రపరిచిన రికార్డులను పరిశీలిస్తూ రిజిస్టర్లు సక్రమంగా నిర్వహించడం లేదని దీని మీద సిబ్బందికి సరైన అవగాహన లేకపోవడం శిక్షణలు నిర్వహించి అవగాహన పెంపొందించడం ద్వారా నైపుణ్యత కలిగి సిబ్బంది సక్రమంగా విధులు నిర్వహిస్తారని తద్వారా పారదర్శకత రెవెన్యూ కాలనీ లక్ష్యంగా ముందుకు పోతున్నామని చెప్పారు. తదుపరి పశు వైద్యశాలను సందర్శించి పశువులకు అందుతున్న వైద్య సేవలు, టీకాలు నిర్వహణ సంబంధిత వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ వైద్యాధికారులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మద్ది మేడారం జాతర ఏర్పాట్లపై కలెక్టర్ సమగ్ర సమీక్ష





నర్సంపేట, సాక్ష్యం న్యూస్ : నల్లబెల్లి మండలంలోని మద్ది మేడారంలో జనవరి 28, 29, 30 తేదీల్లో జరగనున్న జాతర ఏర్పాట్లను వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద బుధవారం క్షేత్రస్థాయిలో పరిశీలించి సమగ్రంగా సమీక్షించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా జాతరను సజావుగా నిర్వహించేందుకు అధికారులకు తగిన సూచనలు చేశారు. ఈ సందర్భంగా రోడ్ల అభివృద్ధి, లైటింగ్ ఏర్పాటు, ఆలయ పరిసరాల కలరింగ్ పనులు, అత్యవసర సేవల కోసం మెడికల్ క్యాంపుల ఏర్పాటు, భక్తులకు అవసరమైన త్రాగునీటి వసతులు, వాహన రద్దీని నియంత్రించేందుకు పార్కింగ్ స్థలాల కేటాయింపు వంటి అంశాలపై జిల్లా కలెక్టర్ అధికారులతో విస్తృతంగా చర్చించారు. అలాగే మద్ది మేడారం ప్రధాన పూజారి దురిశెట్టి నాగరాజు గారితో మాట్లాడి జాతర నిర్వహణకు కావలసిన అవసరాలను తెలుసుకున్నారు. గత జాతర నిర్వహణ చేసిన ఏర్పాటును పరిశీలించి, ఈ జాతరకు చేసే ఏర్పాట్ల నివేదికలు సమర్పించాలని నల్లబెల్లి తహసిల్దార్ ను ఆదేశించారు. అన్ని శాఖల సమన్వయంతో భక్తులకు సౌకర్యవంతమైన, సురక్షితమైన జాతర నిర్వహణ చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నాగరాజుపల్లి సర్పంచ్ ఎరుకలి లలిత, నల్లబెల్లి ఎమ్మార్వో ముప్పు కృష్ణ, ఎంపీడీవో శుభం నివాస్, గ్రామ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## పాలకుర్తి మేజర్ గ్రామ పంచాయతీ నూతన పాలకవర్గానికి తొలి ఫిర్యాదు

- కాలినడక బాట అన్యాక్రాంతంపై సర్పంచ్‌కు అందజేత
- ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం అయితే ఉపేక్షించేది లేదు - సేవ్ పాలకుర్తి ఫోరం బాధ్యులు గూడూరు లెనిన్, బండిపెల్లి మధు



పాలకుర్తి/డిసెంబర్ 24(సాక్ష్యం):- పాలకుర్తి నియోజకవర్గ పట్టణ కేంద్రంలోని గ్రామ పంచాయతీకి సంబంధించిన గల్లీలు, సందులు, కాలి నడకడ బాటలు కబ్జాలకు గురై అన్యాక్రాంతం అవుతున్నాయని వీటిపై వెంటనే గ్రామపంచాయతీ చర్యలు చేపట్టాలని సేవ్ పాలకుర్తి ఫోరం అధ్యక్షులు గూడూరు లెనిన్, కో-ఆర్డినేటర్ బండిపెల్లి మధు లు గ్రామ పంచాయతీ సర్పంచ్ కమ్మగాని విజయ నాగన్నగౌడ్, ఉప సర్పంచ్ గాదెపాక కిరణ్ లకు ఆధారాలతో లిఖిత పూర్వకంగా ఫిర్యాదు అందజేశారు. రాజీవ్ చౌరస్తాలోని సంతోషిమాత జ్యువెలరీ దుకాణం ఇంటి యజమాని మైస్కర్ వెంకన్న, తమ్మి మధు ల ఇంట మధ్య గల్లి (సందు) గ్రామ పంచాయితీ బాటగా బాటసారులకు అందుబాటులో ఉందని ఈ బాటను అక్రమంగా అతిక్రమించి, బాటసారులు నడవడానికి ఇబ్బంది కలిగిస్తూ ఇంటి యజమానులు మెట్ల నిర్మాణం చేపట్టారని ఫిర్యాదు లో పేర్కొన్నారు. ఈ మెట్ల వలన బాటసారులు అనేక ఇబ్బందులు పడుతున్నారని, ఈ గ్రామ పంచాయతీ బాటకు మధ్యలో పుటపాత్ పైన మిర్చీ బండిని ఏర్పాటు చేయించి వారి వద్దనుండి సంవత్సరానికి లక్షల రూపాయలు కిరాయి డబ్బులు వసూలు చేసుకుంటున్నారని ఫిర్యాదు లో పేర్కొన్నామని అన్నారు. కాబట్టి ఇట్టి విషయం పై గ్రామపంచాయతీ అధికారికంగా చర్యలు తీసుకుని బాటసారులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని ఫిర్యాదు లో పేర్కొన్నామని గూడూరు లెనిన్, బండిపెల్లి మధు లు తెలిపారు. ప్రభుత్వ భూములు, బాటలు, నాలాలు, చెరువులు, కుంటలు అన్యాక్రాంతం అయితే ఉపేక్షించేది లేదని న్యాయ పోరాటాలకు సిద్ధమని వారు తెలిపారు.

## తెలంగాణ ఉద్యమకారులకు
# ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

- తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జనగామ జిల్లా అధ్యక్షులు గుగులోతు రాములు నాయక్
- నూతన సర్పంచ్ కమ్మగాని విజయ నాగన్నగౌడ్, ఉప సర్పంచ్ గాదెపాక కిరణ్‌లకు వినతిపత్రం అందజేత



పాలకుర్తి: డిసెంబర్ 24(సాక్ష్యం):- ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనకు కృషి చేసిన ఉద్యమకారులను గుర్తించి వారికోసం ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జనగామ జిల్లా అధ్యక్షులు గుగులోతు రాములు నాయక్ (దేవ్ సింగ్ ) డిమాండ్ల తో కూడిన వినతి పత్రాన్ని గ్రామ పంచాయతీ సర్పంచ్ కమ్మగాని విజయ నాగన్నగౌడ్, ఉప సర్పంచ్ గాదెపాక కిరణ్ లకు బుధవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో సన్మానించిన అనంతరం వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. గత అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఉద్యమకారులకు అండగా ఉంటామని హామీలతో కూడిన మ్యానిఫెస్టో విడుదల చేసిందని అనంతరం ఎన్నికలలో గెలుపొంది ఇచ్చిన హామీలను విస్మరిస్తుందని అన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం, పింఛను సదుపాయం హామీల కోసం కృషి చేయాలని, ప్రభుత్వ పథకాలలో, ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో తెలంగాణ ఉద్యమకారులకు ముందు ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎడవెల్లి దండయ్య,అనుముల అంజిరావు, వంగాల తిరుపతి రెడ్డి, గాదెపాక యాకయ్య, ఎడవెల్లి కొంరుమల్లు, సింగ మహేందర్ రాజు, గూడూరు లెనిన్, గాదెపాక మాహిందర్, పులి యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్య ద్వారా సమూల మార్పులు: ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



మెదక్ జిల్లా ప్రతినిధి ( సాక్ష్యం న్యూస్ ) 24 డిసెంబర్ విద్య ద్వారా నే వ్యక్తి జీవితంలో సములమైన మార్పులు జరుగుతాయని కార్మిక శాఖామంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. మెదక్ జిల్లా చేగుంట మండలంలోని రైతు వేదికలో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీకి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డితో హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ ప్రజాసంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, విద్య ద్వారానే వ్యక్తులలో సమూల మార్పులు జరుగుతాయి అన్నారు. చేగుంట గ్రామపంచాయతీకి కొత్త భవనం,చేగుంట మండలానికి డిగ్రీ కళాశాల మంజూరు చేస్తున్నట్టు తెలిపారు. మొత్తం 38 మందికి గాను 3,804,408 రూపాయల చెక్కులను లబ్దిదారులకు అందించారు. రాష్ట్రంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలైతున్నాయి అన్నారు. అర్హత గల వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు త్వరిత గతిన నిర్మాణాలు పూర్తి చేయాలన్నారు . వచ్చే సంవత్సరానికి నియోజకవర్గానికి మరో 3,500 ఇండ్లు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 17 లక్షల ఇండ్లు నిర్మించాలని ప్రభుత్వం లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. పోయిన విద్యా సంవత్సరానికి 50,000 మంది టీచర్లను భర్తీ చేశామని, కొత్త రేషన్ కార్డులు, 200 యూనిట్ల కరెంటు, సన్న బియ్యం లాంటి మహత్తర కార్యక్రమాల అమలైతున్నై అన్నారు. పింఛన్ల పెంపు విషయంలో ముఖ్యమంత్రి గారితో నిన్న సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. త్వరలోనే పింఛన్ల పెంపు కార్యక్రమం మొదలవుతుందన్నారు. దుబ్బాక శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ నిరుపేదలకు, పేదింటి ఆడపిల్లలకు ఉపయోగపడాలని గత ప్రభుత్వం కళ్యాణ లక్ష్మి ,షాది ముబారక్ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందన్నారు. గ్రామాల్లో సర్పంచులు అనేక ఇబ్బందులు పడుతున్నారని వారికి నిధులు మంజూరు చేయాలని తెలిపారు. ఇటీవల కురిసిన బారి వర్షాలకు పల్లెల్లో, తండాల్లో రోడ్లు దెబ్బతిన్నాయని, ట్రాన్స్ఫార్మర్ సమస్యలు ,కరెంటు సమస్యలు, మంచినీటి సమస్యలు అంగన్వాడి సమస్యలు ఉన్నాయని, దుబ్బాక నియోజకవర్గం కోసం ప్రత్యక్ష సమీక్ష సమావేశం ఏర్పాటు చేయాలని మంత్రికి వివరించారు. మంత్రి వివేక్ వెంకటస్వామి ,శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి , జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ చేతుల మీదుగా కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ జరిగింది. అనంతరం నూతనంగా ఎన్నికైన సర్పంచులకు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, తూప్రాన్ ఆర్టీవో జయచంద్ర, తాసిల్దార్ ఆర్ ఐ, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో నూతనంగా ఎన్నుకోబడిన సర్పంచ్‌లు

- ప్రజా ప్రతినిధులతో మెదక్ జిల్లా ఇంచార్జి మంత్రి కార్మిక, ఉపాధి శిక్షణ
కర్మాకారాలు, గనుల, భూగర్భ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి చిట్ చాట్ నిర్వహించారు




మెదక్ జిల్లా ప్రతినిధి ( సాక్ష్యం న్యూస్) 24 డిసెంబర్ చేగుంట మండలంలో రైతు వేదికలో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో భాగంగా ముందుగా గ్రామపంచాయతీ కార్యాలయన్నీ సందర్శించి ప్రజా ప్రతినిధులతో వివిధ సమస్యలను మంత్రి అడిగి తెలుసుకున్నారు. నూతన గ్రామపంచాయతీ కార్యాలయం ఏర్పాటుకు కృషి చేయడంతో పాటు,డిగ్రీ కళాశాల నిర్మాణానికి, గ్రామాల్లో మౌలిక వసతులు, సిసి రోడ్లు, వివిధ అభివృద్ధి పనులపై సహాయ సహకారాలు అందిస్తామని ఈ సందర్భంగా మంత్రి పేర్కొన్నారు. నూతనంగా ఎన్నికైన సర్పంచులకు మంత్రి శుభాకాంక్షలు తెలియజేశారు. నూతనంగా ఎన్నికైన సర్పంచులు గ్రామ అభివృద్ధికి అహర్నిశలు కృషిచేసి ప్రజలకు అందుబాటులో ఉండాలని మంత్రి సూచించారు..

# పీవీ ఘాట్ వద్ద మాజీ ప్రధాని పీవీ నరసింహారావు 21వ వర్ధంతి



హైద్రాబాద్ డిసెంబర్ 24(సాక్ష్యం):- పీవీ ఘాట్ వద్ద మాజీ ప్రధాని పీవీ నరసింహారావు 21వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన తనయుడు పీవీ ప్రభాకర్ రావు మాట్లాడుతూ, నరసింహారావు వారసత్వం కేవలం ఆయన అమలు చేసిన చారిత్రక ఆర్థిక సంస్కరణలకే పరిమితం కాదని, దేశ నిర్మాణంలో ఆయన పాత్ర ఎంతో విశాలమైనదని స్పష్టం చేశారు. ఆయనను ఒక కర్మయోగి, స్థితప్రజ్ఞుడుగా వర్ణించిన ప్రభాకర్ రావు, లోతైన మేధస్సు, అంతర్గత శాంతి, అపార సహనంతో దేశాన్ని కీలక మలుపులో నడిపించిన మహానాయకుడిగా నరసింహారావును స్మరించారు. నరసింహారావు బహుముఖ ప్రతిభను గుర్తు చేస్తూ, భూ సంస్కరణలు, విద్యా సంస్కరణల ప్రగతిలో ఆయన కీలక పాత్ర పోషించారని ప్రభాకర్ రావు తెలిపారు. సామాజిక సమానత్వం, జ్ఞాన సాధికారతే భారతదేశ దీర్ఘకాలిక అభివృద్ధికి మూలాధారమన్న నమ్మకంతో ఆయన ఈ సంస్కరణలను ముందుకు తీసుకెళ్లారని అన్నారు. గ్రామీణ ప్రాంతాలు, పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలనే లక్ష్యంతో నవోదయ విద్యాలయాల విస్తరణకు ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. విదేశాంగ విధానంలోనూ నరసింహారావు దూరదృష్టిని ప్రస్తావించిన ప్రభాకర్ రావు, ముఖ్యంగా లుక్ ఈస్ట్ పాలసీ ద్వారా దక్షిణాసియా దేశాలతో భారత సంబంధాలకు కొత్త దిశ చూపారని చెప్పారు. ఈ విధానం భారతదేశ వ్యూహాత్మక, ఆర్థిక ప్రయోజనాలను బలోపేతం చేసిందని అన్నారు. అణు శక్తి, క్షిపణి సాంకేతికత రంగాల్లో భారత్ సాధించిన పురోగతికి కూడా నరసింహారావు వ్యూహాత్మక ఆలోచనలు, నిశ్శబ్దమైన కానీ దృఢమైన నిర్ణయాలే పునాది అని తెలిపారు. ఇవే జాతీయ భద్రతకు, సాంకేతిక స్వావలంబనకు మార్గం వేశాయని అన్నారు. "విద్యావంతతకు వినయం, ధైర్యానికి సమన్వయం, సంస్కరణలకు స్థిరత్వం కలగలిపిన నాయకత్వమే నరసింహారావు ప్రత్యేకత. నేడు మనం చూస్తున్న నూతన భారతంలో ఆయన ఆలోచనల ముద్ర స్పష్టంగా కనిపిస్తోంది," అని పీవీ ప్రభాకర్ రావు అన్నారు. ఈ స్మారక కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు హెచ్. వేణుగోపాల్ రావు, ఎస్. రాజయ్య, బీజేపీ చీఫ్ మీడియా ప్రతినిధి ఎన్.వి. సుభాష్, సీనియర్ జర్నలిస్ట్ మరియు తెలంగాణ యూత్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీవైజేఎఫ్) అధ్యక్షుడు డా. జితేందర్ రావు తానుగుల, పీవీ శరత్, పి. సుశీల్ కుమార్, పీవీ మాధన్ మోహన్, పీవీ కిరణ్, ఎం. హరిబాబు, ఉదయ్ నాగరాజు తదితర ప్రముఖులు, పీవీ నరసింహారావు కుటుంబ సభ్యులు, అభిమానులు, శ్రేయోభిలాషులు హాజరయ్యారు. దేశ ప్రజాస్వామ్య, అభివృద్ధి ప్రయాణాన్ని మలిచిన దార్శనికుడు, సంయమనంతో కూడిన సంస్కరణవాది అయిన పీవీ నరసింహారావుకు ఈ సభలో పాల్గొన్నవారు గంభీరంగా నివాళులు అర్పించారు.

## జనగామ జిల్లా ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



జనగామ, డిసెంబర్ 24(సాక్ష్యం):- శాంతి, ప్రేమ, కరుణల సందేశాన్ని అందించిన ఏసుక్రీస్తు జన్మదిన వేడుకలను పురస్కరించుకుని జిల్లా ప్రజలకు కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ బుధవారం ఒక ప్రకటన ద్వారా క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఏసుక్రీస్తు బోధనలు నేటి సమాజానికి ఎంతో ఆదర్శప్రాయమని ప్రజలు ప్రేమ, సేవాభావంతో మానవత్వాన్ని కాపాడుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ వేడుకలను పరస్పర సౌహార్దంతో ఘనంగా జరుపుకోవాలని కోరారు. ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, ఆనందంగా జీవించాలని, భగవంతుని దీవెనలు అందరికీ ఉండాలని కలెక్టర్ ఆకాంక్షించారు.

# కపిల్ దేవ్, వీరేంద్ర సెహ్వాగ్, సురేష్ రైనా, దిల్ రాజు చేతుల మీదుగా ఘనంగా ప్రారంభం అయిన టాలీవుడ్ ప్రో లీగ్...

భారతీయులకు క్రికెట్, సినిమానే ఎంటర్‌టైన్‌మెంట్ అనే విషయం అందరికి తెలిసిందే. ఈ రెంటికి విడదీయ లేని అనుబంధం ఉంది. దీనిని దృష్టిలో ఉంచుకుని నటునిగా మంచి గుర్తింపు పోస్ట్‌లను పక్కనపెట్టి అందరూ కలిసి క్రికెట్ ఆడితే ఎలా ఉంటుంది? అనే ఆలోచన నుండి పుట్టిందే మా ఈ టాలీవుడ్ ప్రో లీగ్. ఒకసారి పోలీస్ డిపార్ట్‌మెంట్ వారితో కలిసి క్రికెట్ రాజు గారు గోహెడ్ అనగానే నేను ఇంకేం ఆలోచించలేదు. వెంటనే ఈ ఐడియాను ఈబిజీ గ్రూప్ యండి ఇర్ఫాన్‌ఖాన్‌గారికి, హరికి చెప్పాను. వాళ్లు మంచి ప్రోగ్రాం అవుతుంది అంటూ వచ్చే ఆదాయంలో కొంత భాగాన్ని ఎఫ్‌డిసి చైర్మెన్ 'దిల్' రాజు చేతుల మీదుగా సేవా ( వెల్ఫేర్ )కార్యక్రమాలకు అందిస్తాం'' అన్నారు. దిల్ రాజు మాట్లాడుతూ–'' ఈ లీగ్ పేరు టాలీవుడ్ మాట్లాడుతూ– '' చిత్ర పరిశ్రమలోని అందరితో కలిసి క్రికెట్ ఆడాలి అనే ఆలోచనే భలే ఉంది. 24 శాఖల్లోని క్రికెటర్లందరూ రెడీగా ఉండండి..ఇరగదీద్దాం'' అంటూ శైలేష్ కొలను నటించిన క్రికెట్



తెచ్చుకున్న వంశీ చాగంటి ఈబిజీ గ్రూప్ ఇర్ఫాన్‌ఖాన్, హరితో కలిసి టాలీవుడ్ ప్రో లీగ్‌ను ఏర్పాటు చేయటం జరగింది. హైదరాబాద్‌లోని నోవాటెల్ హోటల్‌లో ఎంతో ఘనంగా 'టాలీవుడ్ ప్రో లీగ్' ప్రారంభ వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా లెజెండరీ క్రికెటర్స్ కపిల్ దేవ్, వీరేంద్ర సెహ్వాగ్, సురేశ్ రైనా హాజరయ్యారు. ఈ సందర్భంగా టాలీవుడ్ ప్రో లీగ్ ఫౌండర్స్‌లో ఒకరైన వంశీ చాగంటి మాట్లాడుతూ–'' స్టార్స్ మాత్రమే క్రికెట్ ఆడటం ఇప్పటివరకు మనందరం చూశాం. సినిమా పరిశ్రమ 24 శాఖల్లోని పనిచేసే ఎవరైనాసరే వారి ఆడుతున్నప్పుడు ఓపెనెర్లుగా పోలీస్ బాస్ సి.వి ఆనంద్‌గారు,కానిస్టేబుల్ లోక్‌నా«ద్ నాయక్‌తో కలిసి బ్యాటింగ్‌కు వచ్చి చక్కటి సమన్వయంతో ఇద్దరు ఎంతో గొప్పగా ఆడారు. ఆరోజు వారి పోస్ట్‌లను పక్కనపెట్టి వారిద్దరు కలిసి ఆడిన క్రికెట్ ఆటే నా మదిలో నిలిచిపోయింది . అప్పుడనిపించింది మన ఇండస్ట్రీలో కూడా అనేక శాఖల్లో పనిచేసే ఎంతోమంది క్రికెట్‌ను బాగా ఆడతారు. వాళ్లందరిని ఒక తాటిపైకి తీసుకువస్తే బావుంటుంది అనే ఐడియాను 'దిల్' రాజుగారికి చెప్పగానే మంచి ఐడియా వంశీ దీన్ని నువ్వు ఎగ్జిక్యూట్ చేయ్ నీ వెనక నేనున్నాను అంటూ అభయమిచ్చారు. ముందుకు వచ్చి ఇంత గొప్ప ప్రోగ్రాం చేయటానికి ఎంతో సహకరించారు. ఫిబ్రవరి 13,14,15, 21,22 తేదిల్లో ఐదురోజుల పాటు జరిగే ఈ క్రికెట్ సమరం ఉప్పల్ స్టేడియంలో జరగనుంది. ఈ పోటీల్లో ఆరు టీమ్‌లు పాల్గొంటాయి. ఆరు టీమ్‌లకు టాలీవుడ్‌లోని ప్రముఖ నిర్మాణ సంస్థలు ఓనర్స్‌గా వ్యవహరిస్తాయి. ఆ నిర్మాతలు ఎవరు అనేది ప్రస్తుతానికి సస్పెన్స్'' అన్నారు. టాలీవుడ్ ప్రో లీగ్ నిర్వాహకులు ఇర్ఫాన్‌ఖాన్, హరి మాట్లాడుతూ–'' మీ అందరి సహకారం ఇలాగే కొనసాగితే భారతదేశమంతటా ఇలాంటి లీగ్‌లను మా కంపెనీ ఈబిజి కొనసాగిస్తుంది. ఈ క్రికెట్ లీగ్ ద్వారా ప్రో లీగే కానీ నా ఉద్దేశ్యంలో మాత్రం తెలంగాణా సంప్రదాయం ప్రకారం ఇది తెలుగు సినిమా అలయ్–బలయ్‌గా ఫీలవుతున్నా. వంశీ వచ్చి ఈ ఐడియా చెప్పగానే ఎంతో మంచిగా అనిపించింది. ఎలాగైనా సరే ఈ టాలీవుడ్ క్రికెట్ లీగ్‌ను ముందుకు తీసుకువెళ్లి సక్సెస్ చేస్తాను'' అన్నారు. టాలీవుడ్ ప్రో లీగ్ లోగోను, జెర్సీలను, విన్నర్స్ కప్‌ను కపిల్, సెహ్వాగ్, సురేశ్‌రైనా, దిల్ రాజు, సంగీత దర్శకుడు తమన్, ఇర్ఫాన్ ఖాన్, సోనూసు«ద్, రాశీఖన్నా, హరి చేతుల మీదుగా విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన దర్శకులు అనిల్ రావిపూడి, ప్రశాంత్ వర్మ, శైలేష్ కొలను, ఓంకార్ యాడ్ వీడియోను విడుదల చేశారు''. నిర్మాతలు పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ టి.జి విశ్వప్రసాద్, ఫస్ట్‌ఫ్రేమ్ ఎంటర్‌టైన్‌మెంట్ రాజీవ్‌రెడ్డి, 'సితార' నాగవంశీ, షైన్ స్క్రీన్ సాహు గారపాటి, ఎస్వీసిసి బాపినీడులతో పాటు నటులు అశ్విన్‌బాబు, ఖయ్యూం, హర్ష చెముడు 'కమిటీ కుర్రోళ్లు' సినిమా దర్శకుడు యధు వంశీతో పాటు ఆ సినిమా టీమంతా ఈ వేడుకలో పాల్గొన్నారు. నటులు మురళీశర్మ, ఆశిశ్ విద్యార్థి, డినో మోరియాలతో పాటు 24 శాఖల్లోని వివిధ విభాగాల్లో క్రికెట్ ఆడే దాదాపు 150 మంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## తాళ్లూరు బాలిక వసతి గృహం ప్రారంభం

ఒంగోలు,డిసెంబర్24: ప్రకాశం జిల్లా తాళ్లూరులో రూ.2 కోట్లతో నిర్మించిన బాలికల వసతి గృహాన్ని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి ప్రారంభించారు. ఎనిమిది నుంచి ఇంటర్మీడియట్ వరకు సుమారు 100 మంది విద్యార్థినిలకు ఇక్కడ వసతి కల్పించనున్నారు. విద్యారంగంలో పరిస్థితులు మెరుగు పర్చేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. గతంలో విద్యారంగం పూర్తిగా భ్రష్టు పట్టిందన్నారు. దానిని గాడిన పెడుతున్నామని అన్నారు. మౌలిక వసతులకు అధికనిధులు వెచ్చిస్తున్నామని మంత్రి అన్నారు. దీని అభివృద్ధి కోసం అవసరమైన వసతులు కల్పిస్తామని ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసుల రెడ్డి హామీ ఇచ్చారు. దర్శి నియోజకవర్గం తెదేపా బాధ్యులు గొట్టిపాటి లక్ష్మి, వివిధ శాఖల అధికారులు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అండర్ గ్రౌండ్ కేబుల్‌పై పిల్

### కొట్టివేసిన హైకోర్టు

అమరావతి,డిసెంబర్24: ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో అండర్ గ్రౌండ్ విద్యుత్ కేబుల్ ఏర్పాటు కోసం ఖరారు అయిన టెండర్ పై దాఖలైన ప్రజాప్రయోజన వ్యాజ్యంపై హైకోర్టులో బుధవారం విచారణ జరిగింది. ఆ పిల్‌ను విచారించిన హైకోర్టు కొట్టేసింది. నోటిఫికేషన్ జారీ చేసిన ఏడాది తరువాత అందులోని నిబంధనలను సవాల్ చేయడం ఏమిటని పిటిషనర్‌ను హైకోర్టు ప్రశ్నించింది. ఎల్ 1గా నిలిచిన బీఎస్సార్ సంస్థతో పాటు మొత్తం మూడు సంస్థలు బిడ్డింగ్‌లో పాల్గొన్నాయని ధర్మాసనం గుర్తుచేసింది ఎల్ 1గా నిలిచిన బీఎస్సార్ ఇన్‌ఫ్రాటెక్‌కు టెండర్ కేటాయిస్తే తప్పేముందని హైకోర్టు ప్రశ్నించింది. ప్రభుత్వం తరుపున అడ్వకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్ వాదనలు వినిపించారు. పిటిషనర్ తరుపున న్యాయవాది మెట్ల చంద్రశేఖర్ వాదించారు. నచ్చిన వారిని ఎంపిక చేసుకునే విధంగా టెండర్ నోటిఫికేషన్‌లో నిబంధనలు పెట్టారని పిటిషనర్ తరుపు న్యాయవాది మెట్ల చంద్రశేఖర్ పేర్కొన్నారు. పిల్ దాఖలు చేసే ముందు పిటిషనర్ కనీసం అధ్యయనం చేయలేదని అడ్వకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్ వాదనలు వినిపించారు. టెండర్ నిబంధనలపై అభ్యంతరం ఉంటే పాల్గొన్న సంస్థలు కోర్టును ఆశ్రయించాలి కాని, అడ్వకేట్ ముసుగులో పిల్ వేయడానికి వీలులేదని దమ్మాలపాటి వాదించారు. దీంతో హైకోర్టు ఆ పిల్‌ను కొట్టేస్తూ తీర్పునిచ్చింది.



## జగన్ హయాంలో తిరుమల భ్రష్టు

### కల్తీ నెయ్యి వ్యవహారాలు బయటపడుతున్నాయి
### విలేకర్లతో మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి

అమరావతి,డిసెంబర్24: జగన్ ప్రభుత్వ హయాంలో తిరుమల తిరుపతి దేవస్థానం టీటీడీలో అనేక అవినీతి కార్యక్రమాలు జరిగాయని.. అన్ని ఒక్కొక్కటిగా బయటకు వస్తున్నాయని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి తెలిపారు. బుధవారం అమరావతిలో మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ.. స్వామి వారి లడ్డు ప్రసాదం తయారీలో వినియోగించిన కల్తీ నెయ్యి వ్యవహారంలో సైతం సంచలన విషయాలు బయటకు వస్తున్నాయని పేర్కొన్నారు. రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చే భక్తులనే కాకుండా.. దేశవిదేశాల నుంచి వచ్చే భక్తులను కూడా అనేక ఇబ్బందులకు గురిచేశారని విమర్శించారు. అంతేకాదు.. తిరుమల వచ్చే భక్తులకు సౌకర్యాల కల్పించే విషయంలో కూడా గత ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిం దంటూ మండిపడ్డారు. టీటీడీ చైర్మన్‌గా వైవీ సుబ్బారెడ్డి ఉన్న సమయంలో అనేక అక్రమాలు జరిగాయని ఆరోపించారు. నేడు ఆయన నేడు బయటకు వచ్చి ఎటువంటి అక్రమాలు జరగలేదని చెప్తున్నాడంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత గత ప్రభుత్వ పాలనలో అన్నప్రసాదంలో కానీ, వసతి విషయంలో కానీ అక్రమాలన్నీటిని బయటకు తీస్తున్నామని మంత్రి జనార్దన్ రెడ్డి వివరించారు. డిసెంబర్ 30వ తేదీన వైకుంఠ ఏకాదశి అని.. ఆ రోజు 90 శాతానికి పైగా సామన్య భక్తులకు సౌకర్యాలు కల్పించాలనే ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని చెప్పారు. అలాగే, లడ్డు ప్రసాదం తయారీకి వినియోగిస్తున్న నెయ్యిని కూడా అన్ని పరీక్షలు నిర్వహించి తరువాతే లడ్డు తయారీకి ఉపయోగిస్తున్నామని వివరించారు. ఇవన్నీ చూసి ఓర్వలేక.. పత్రికల ద్వారా తిరుమలపై అసత్య ప్రచారాలు చేయిస్తున్నారంటూ వైసీపీ నాయకులపై మండిపడ్డారు. దేవుడి మీద నమ్మకం లేని భూమన కరుణాకర్ రెడ్డికి టీటీడీ పదవిని కట్టబెట్టడమే గత ప్రభుత్వ తప్పు అని ప్రజలందరూ అనుకుంటున్నారని పేర్కొన్నారు.కూటమి ప్రభుత్వ పాలన పట్ల ప్రజల నుంచి మంచి స్పందన వస్తుందని.. ఇది చూసి వైసీపీ నాయకులు ఓర్వలేకపోతున్నారన్నారు. ఇటీవల విశాఖపట్నం వేదికగా నిర్వహించిన సీఐఐ భాగస్వామ్య సదస్సు ద్వారా రాష్ట్రానికి కోట్లాది రూపాయల పెట్టుబడులుగా వచ్చాయన్నారు. దీంతో దేశం మొత్తం ఆంధ్రరాష్ట్ర పురోగతి చూస్తుందని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి పేర్కొన్నారు.

## క్రైస్తవులకు క్రిస్మస్ విందు

కోదాడ డిసెంబర్ 24 (సాక్ష్యం):





క్రిస్మస్ పండుగ సందర్భంగా ప్రభుత్వం ఆధ్వర్యంలో కోదాడ పట్టణంలో క్రైస్తవులకు బుధవారం విందు ఏర్పాటుచేశారు. గ్రంథాలయం చైర్మన్ వంగవేటి రామారావు, టీపీసీసీ డెలిగేట్ లక్ష్మీనారాయణరెడ్డి విందు భోజనాలను ప్రారంభించి మాట్లాడారు. నియోజకవర్గ పాస్టర్స్, క్రైస్తవులు, అధికారులు పాల్గొన్నారు.

## హాస్పిటాలిటీ ఇండస్ట్రీకి రుషికొండ ప్యాలెస్

### అన్ని విధాలుగా ఆలోచన చేస్తున్నాం
### ప్యాలెస్ వినియోగంపై ఉపసంఘం చర్చ

అమరావతి,డిసెంబర్24: విశాఖ రుషికొండ ప్యాలస్‌పై మంత్రి వర్గ ఉపసంఘం సమావేశం జరిగిందని... అవకాశం ఉందన్నారు. రుషికొండ చివరి రెండు బ్లాక్‌లు ప్రజలకు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహణకు, టూరిస్ట్ అవసరాల సముద్రం ఆటు పోట్ల వల్ల రుషికొండ కింద 9 ఎకరాల్లో 2 ఎకరాలు మాత్రమే అందుబాటులోకి వస్తాయన్నారు. ఏడు



హాస్పిటాలిటీ ఇండస్ట్రీకి ప్యాలెస్‌ను ఇచ్చే అంశంపై పరిశీలించినట్లు ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ తెలిపారు. కానీ కొంతమంది హోటల్ కోసం అదనపు స్థలం కావాలని అడిగారని చెప్పారు. రుషికొండ కింద ఉన్న 9 ఎకరాలు స్థలంలో ఏడు ఎకరాలు సీఆర్‌జెడ్ నిబంధనలోకి వస్తాయని.. ఆ 7 ఎకరాల్లో ఎలాంటి నిర్మాణం చేయకూడదన్నారు. తమకు ఇదో సవాల్‌గా మారిందన్నారు. ఎల్లుండి మరోసారి సమావేశం అవనున్నట్లు చెప్పారు. రుషికొండ నిర్మాణాలపై మళ్ళీ నిర్మాణాలు చేసే అవకాశం ఉందని.. పైన రెండు ఫ్లోర్లు వేసుకునే కోసం ఉంచుతామని చెప్పారు. తాజ్ గ్రూప్, లీలా హోటల్ గ్రూప్, అట్మాస్పియర్ కోర్ వంటి గ్రూప్ హోటల్స్ ముందుకు వచ్చాయని మంత్రి పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు. రుషికొండపై ఇప్పుడు తలబద్దలు కొట్టుకోడానికి ఆనాటి ప్రభుత్వమే కారణమని ఏపీ టూరిజం శాఖా మంత్రి కందుల దుర్గేష్ విమర్శించారు. ఆదాయం వచ్చే భవనాలు కూల్చి ప్యాలెస్ కట్టారని మండిపడ్డారు. మరోసారి రుషికొండ వినియోగంపై చర్చ జరుగుతుందన్నారు. అనేక ప్రపోజల్స్ వస్తున్నాయని.. వయబుల్ ప్రాజెక్ట్ ఏంటి అనే అంశంపై దృష్టి పెట్టామని తెలిపారు. ఎకరాలు సీఆర్‌జెడ్ నిబంధనల పరిధిలోకి ఉంటాయని మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. ꠱ాగా.. రుషికొండ ప్యాలెస్‌ను ఎలా వినియోగించాలన్న అంశంపై ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేబినెట్ సబ్ కమిటీ 3వ భేటీ బుధవారం జరిగింది. సచివాలయంలో జరిగిన ఈ సమావేశంలో మంత్రులు పయ్యావుల కేశవ్, కందుల దుర్గేష్, పర్యాటక శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అజయ్ జైన్, టూరిజం ఎండీ, ఏపీ టీఏ సీఈఓ ఆమ్రపాలి కాట, పర్యాటక శాఖ అధికారులు పాల్గొనగా... మంత్రి మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి వర్చువల్‌గా పాల్గొన్నారు.

## గుడిబండలో రేపటి నుంచి ఉరుసు వేడుకలు

కోదాడ డిసెంబర్ 24,(సాక్ష్యం)

కోదాడ మండల పరిధిలోని గుడిబండ గ్రామంలో ఖాజానగర్ లో ఈ నెల 26 నుంచి ఉరుసు వేడుకలు నిర్వహిస్తున్నట్లు ఉరుసు కమిటీ నిర్వాహకులు బుధవారం తెలిపారు. 26న గంధం వేడుక, 27న ఉర్సు ఊరేగింపు ఉంటుందని తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## ఎఐ సాయంతో హైటెక్ కాపీయంగ్

హైదరాబాద్,డిసెంబర్24(సాక్ష్యం): ఎఐ సాయంతో నకలు కొట్టబోయి దొరికిన ఓ యువకుడి వ్యవహారం ఆలస్యంగా వెలుగుచూసింది. గతంలో నేరుగా చిట్టీలతో కాపీ కొట్టేవారు. ఇప్పుడు ఎఐ వచ్చింది. ఈ ఎఐ టెక్నాలజీని వాడి పరీక్షల్లో కాపీ కొట్టేద్దామనుకున్న ఇద్దరు యువకులను అధికారులు గుర్తించారు. ఈ ఘటన గత ఆదివారం హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో జరిగింది. గచ్చిబౌలిలోని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ నాన్–టీచింగ్ విభాగంలో జూనియర్ ఆఫీస్ అసిస్టెంట్ ఉద్యోగ నియామకాల కోసం ఇటీవల నోటిఫికేషన్ విడుదలయ్యింది. ఈ మేరకు ఈ నెల 21వ తేదీన ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు యూనివర్సిటీ క్యాంపస్‌లో రాత పరీక్ష నిర్వహించారు. ఈ పరీక్షకు హర్యానాకి చెందిన అనిల్ (30) హాజరయ్యాడు. పరీక్ష రాస్తున్న సమయంలో అతని చెవిలో ఉన్న బ్లూటూత్ డివైస్ నుంచి పదేపదే బీప్ సౌండ్ రావడంతో ఇన్విజిలేటర్ కు అనుమానం వచ్చి వెంటనే ఆ యువకుడిని తనిఖీ చేశారు. ఆ సోదాలో అనిల్ షర్ట్‌కు అమర్చిన స్కానర్ డివైస్ బయటపడింది. అనిల్ క్వశ్చన్ పేపర్‌ను ఆ స్కానర్ ద్వారా స్కాన్ చేసి, బాత్‌రూంకు వెళ్లి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాయంతో సమాధానాలు తెలుసుకుని, చెవిలో ఉన్న బ్లూటూత్ ద్వారా వాటిని వింటూ జవాబులు రాస్తున్నట్లు అధికారులు గుర్తించారు. ఈ ఘటనతో అప్రమత్తమైన యూనివర్సిటీ అధికారులు పరీక్ష హాలులోని ఇతర అభ్యర్థులను కూడా నిశితంగా పరిశీలించారు. సోదాలు చేశారు. ఈ క్రమంలోనే హర్యానాకు చెందిన మరో యువకుడు సతీష్ కూడా ఇదే తరహాలో హైటెక్ పద్ధతిలో కాపీ చేస్తున్నట్లు గుర్తించారు. దీంతో ఇద్దరు యువకులను అదుపులోకి తీసుకున్న వర్సిటీ అధికారులు, వారిని గచ్చిబౌలి పోలీసులకు అప్పగించారు. హెచ్‌సీయూ రిజిస్ట్రార్ దేవేష్ నిగమ్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. నిందితులను అరెస్టు చేసిన పోలీసులు? అనంతరం రిమాండ్‌కు తరలించారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చే జీవోలు పారదర్శకం

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజనరీ నేత
- నిజామాబాద్‌లో అత్యధిక సర్పంచ్‌ల గెలుపు
- రాబోయే స్థానిక ఎన్నికల్లోనూ సత్తా చాటుతాం
- టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్

నిజామాబాద్,డిసెంబర్24(సాక్ష్యం): రాష్ట్రంలో అత్యధిక కాంగ్రెస్ సర్పంచులు నిజామాబాద్ జిల్లాలోనే గెలుపొందారని.. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ సత్తా చాటుతామని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చే జీవోలు పారదర్శకంగా ఉంటాయన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఒక్క జీవోను కూడా బహిర్గతం చేయలేదన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక విజన్ ఉ విలువైన పెట్టుబడులకు ఒప్పందం కుదరడం ఇందుకు ఉదాహరణ అని అన్నారు. ప్రజా ప్రభుత్వం పాలనలో మందలించారు. ఆయనలా దిగజారి తాము మాట్లాడమని చెప్పుకొచ్చారు. ప్రజలే కేసీఆర్ అండ్ కోకు బుద్ధి



న్న నాయకుడని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి పాలన కొనసాగిస్తున్నారని పేర్కొన్నారు. గ్లోబల్ సమ్మిట్‌లో రూ. 1.70 లక్షల కోట్లు పదేళ్ల విధ్వంసం నుంచి వికాసం దిశగా ముందుకు వెళ్తున్నామని వెల్లడించారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై అనవసరంగా విమర్శలు చేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. కేసీఆర్ నోరు జారి మాట్లాడితే తమ ప్రతాపం చూపిస్తామని చెబుతారని వార్నింగ్ ఇచ్చారు. ప్రజలకు మంచి చేస్తున్న తమ ప్రభుత్వంపై బీఆర్ఎస్ నాయకులు విషం కక్కుతున్నారని ధ్వజమెత్తారు. తమ ప్రభుత్వంలో ప్రతి పైసా ప్రజల కోసమే ఖర్చు చేస్తున్నామని స్పష్టం చేశారు. ఒక్క రూపాయి కూడా తాము దుర్వినియోగం చేయట్లేదని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తోందని వ్యాఖ్యానించారు. రైతులకు అవసరమైన విద్యుత్తు అందించేందుకు సబ్‌స్టేషన్లు ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు.

రైతులు సాగు చేసిన పంటలకు అవసరమైన నీరు అందించాలంటే విద్యుత్తు ఎంతో అవసరమని వివరించారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ప్రజలు ఆశీర్వదించారని పేర్కొన్నారు. కాంగ్రెస్‌కు ప్రజల్లో వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేక ఫామ్‌హౌస్‌లో కూర్చున్న కేసీఆర్ బయటకు వచ్చి విమర్శిస్తున్నారని ఫైర్ అయ్యారు. అసెంబ్లీకి రాని ప్రతిపక్ష నేత నేడు మాయమాటలు చెబుతున్నారని ఎద్దేవా చేశారు. కేసీఆర్ అసెంబ్లీకి వచ్చే దమ్ముందా అని సవాల్ విసిరారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా తాము సత్తా చూపిస్తామని ధీమా వ్యక్తం చేశారు. అన్నదాతల సంక్షేమం కోసం రైతు రుణమాఫీ, రైతు భరోసా, బీమా పథకం అమలు చేస్తున్నామని మహేశ్ గౌడ్ పేర్కొన్నారు.

# పేదలకు నాణ్యమైన వైద్యంలో రాజీలేదు

**పిపిపి విధానం దేశవ్యాప్తంగా అమలువుతోంది**

**విమర్శలను సమర్థంగా తిప్పి కొట్టాల్సిందే**


**అధికారులతో సమీక్షలో సిఎం చంద్రబాబు స్పష్టీకరణ**

**స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్స్**

**పౌరులకు మెరుగైన సేవలు అందించేలా కార్యాచరణ**

**స్వర్ణాంధ్ర లక్ష్యాలను సాధనపై సిఎం చంద్రబాబు**

అమరావతి,డిసెంబర్24: పేదలకు నాణ్యమైన వైద్యంలో రాజీలేదని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. వైద్య ఆరోగ్య శాఖపై సమీక్ష నిర్వహించిన సీఎం.. పీపీపీ విధానంపై ముందుకేనని తేల్చి చెప్పారు. తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టాలని సూచించారు. కేంద్రం మార్గదర్శకాల మేరకు వీజీఎఫ్‌కు నిర్ణయం తీసుకున్నామన్నారు. వీజీఎఫ్ కింద కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 30 శాతం చొప్పున ఆర్థిక మద్దతు ఉ ంటుందని తెలిపారు. టెండర్ల ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఆంధప్రదేశ్‌లో మెడికల్ కాలేజీల వ్యవహారం కూటమి సర్కార్, వైసీపీ మధ్య తీవ్రమైన యుద్ధానికే తెరలేపింది.. పీపీపీ మోడ్‌ను వ్యతిరేకిస్తూ వైసీపీ పెద్ద ఎత్తున ఆందోళన, నిరసన కార్యక్రమాలు నిర్వహించి.. చివరకు కోటికి పైగా సంతకాలను గవర్నర్‌కు అందజేసిన విషయం విదితమే కాగా.. ఆంధ్రప్రదేశ్‌లో కొత్తగా నిర్మించనున్న మెడికల్ కాలేజీల టెండర్ల పక్రియపై సీఎం నారా చంద్రబాబు నాయుడు కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో వైద్య విద్య, వైద్య మౌలిక సదుపాయాల కల్పన విషయంలో వెనక్కి తగ్గేదే లేదని ఆయన స్పష్టం చేశారు. అమరావతిలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో సీఎం మాట్లాడుతూ.. టెండర్ల ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అంతేకాదు, బిడ్డర్స్ తో నేరుగా సంప్రదింపులు జరపాలన్న సూచన కూడా చేశారు. ఆదోని మెడికల్ కాలేజీ విషయంలో ముందుకొచ్చిన సంస్థతో ఒప్పందం ఖరారు చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు. కాలేజీ నిర్మాణం త్వరగా ప్రారంభమయ్యేలా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. దేశవ్యాప్తంగా పీపీపీ విధానం



విజయవంతంగా అమలులో ఉందని గుర్తుచేసిన చంద్రబాబు.. ఏపీలో కూడా మెడికల్ కాలేజీలను అదే విధానంలో నిర్మించి, ప్రజలకు భారంలేకుండా మెరుగైన వైద్య విద్య అందిస్తామని తెలిపారు. మెడికల్ కాలేజీల నిర్మాణం రాష్ట్ర అభివృద్ధిలో కీలకం. ఇందులో రాజీ లేదు. ఆలస్యం లేకుండా ముందుకు వెళ్లాలి. అని తేల్చి చెప్పారు సీఎం చంద్రబాబు నాయుడు.. సీఎం వ్యాఖ్యలతో టెండర్ల పక్రియ మరింత వేగం పుంజుకునే అవకాశం కనిపిస్తోంది. వైద్య రంగ విస్తరణలో ప్రభుత్వం దూకుడుగా ముందుకెళు ్తండటంతో.. రాష్ట్రంలో వైద్య విద్యకు కొత్త ఊపు రానుంది అని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఆదోని మెడికల్ కాలేజ్ నిర్మాణానికి ముందుకొచ్చిన సంస్థతో ఒప్పందం చేసుకోవాలన్నారు. మంత్రి సత్యకుమార్ యాదవ్, వైద్యారోగ్యశాఖ ఉన్నతాధికారులు సమావేశంలో పాల్గొన్నారు. స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్స్ విధానంలో వేగంగా పౌరులకు మెరుగైన సేవలు అందించేలా కార్యాచరణ రూపొందించాలని చంద్రబాబు స్పష్టం చేశారు. సుస్థిరాభివృద్ధితో పాటు స్వర్ణాంధ్ర లక్ష్యాలను సాధించేందుకు నిర్దేశించుకోవాల్సిన అంశాలపై అధికారులతో సీఎం చర్చించారు. స్వర్ణాంధ్ర లక్ష్యాలు, పది సూత్రాల అమలుపై ఏపీ సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. సచివాలయంలో నిర్వహించిన ఈ సమావేశానికి సీఎస్ విజయానంద్‌తో పాటు జలవనరులు, రెవెన్యూశాఖ ఉన్నతాధికారులు హాజరయ్యారు. ప్రభుత్వ శాఖల మధ్య మెరుగైన సమన్వయం, తక్కువ వ్యయంతో ఇంధనం, విద్యుత్, రవాణా, నీటి భద్రత అందించటమే లక్ష్యంగా ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. జీరో పావర్టీ, మానవ వనరుల అభివృద్ధి, ఉద్యోగాల కల్పన, సాంకేతికత మేళవింపు తదితర అంశాల ఆధారంగా లక్ష్యాలపై అధికారులకు దిశానిర్దేశంచేశారు.

## జగన్‌కు జ్వరం..కార్యక్రమాలు రద్దు

పులివెందుల,డిసెంబర్24: వైసిపి అధినేత వైఎస్.జగన్ స్వల్ప అస్వస్థతకు గురయ్యారు. జ్వరంతో బాధపడుతున్న కారణంగా డాక్టర్ల సూచన మేరకు బుధవారం)కార్యక్రమాలను రద్దు చేసుకున్నారు. ఈ మేరకు వైసిపి ఎక్స్ వేదికగా ఈ ప్రకటనను విడుదల చేసింది. పులివెందుల పర్యటనలో భాగంగా వైఎస్ జగన్ ఇడుపులపాయలో ప్రార్థనల్లో పాల్గొనాల్సి ఉంది. అలాగే, మధ్యాహ్నం పులివెందుల క్యాంపు కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉండాల్సి ఉండగా, అనారోగ్యం కారణంగా ఈ కార్యక్రమాలు రద్దయ్యాయి. క్రిస్మస్ సందర్భంగా గురువారం పులివెందుల సీఎస్ఐ చర్చి క్రిస్టమస్ వేడుకల్లో వైఎస్ జగన్ పాల్గొనే అవకాశం ఉంది.

## న్యూ ఇయర్ వేడుకల్లో సరదాగా గడపండి

**అతిచేస్తే విశాఖ జైలుకు వెళ్లాల్సిందే: కమిషనర్**

విశాఖపట్టణం,డిసెంబర్24: న్యూ ఇయర్ వేడుకలకు అంతా సిద్ధం అవుతున్నారు.. 2025కి బైబై చెప్పేసి.. 2026కి గ్రాండ్‌గా వెల్‌కం చెప్పేందుకు రెడీ అవుతున్నారు.. అయితే, చట్టపరంగా న్యూ ఇయర్ ను ఎంజాయ్ చేయండి, హద్దు మీరితే విశాఖ సెంట్రల్ జైలే గతి అని మాస్ వార్నింగ్ ఇచ్చారు విశాఖ పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి.. న్యూ ఇయర్ ముసుగులో మత్తు సరఫరా చేసే ముఠాలపై ప్రత్యేక దృష్టి పెట్టామన్నారు. న్యూ ఇయర్ వేడుకలను నిర్వహణకు ముందస్తు అనుమతులు తప్పనిసరి అని.. ఈవెంట్ ఆర్గనైజర్లకు స్పష్టమైన సూచనలు ఇచ్చారు.. న్యూ ఇయర్ ముసుగులో అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరికలు జారీ చేశారు.. పార్టీల్లో మత్తు కలిగించే పదార్ధాలు వాడకం నిషేధమని, కొత్త సంవత్సరం ముసుగులో నిబంధనలు అతిక్రమిస్తే జైల్లో ఊసలు లెక్కపెట్టాల్సిందే నన్నారు.. బస్సులు, రైళ్లు తనిఖీలు ముమ్మరంగా చేస్తున్నామని, ఇతర రాష్ట్రాల నుండి గంజాయి, డ్రగ్స్ రవాణా, సరఫరాపై ప్రత్యేక నిఘా పెడుతున్నామన్నారు. న్యూ ఇయర్ మాటునా ఎవరైనా మాదక ద్రవ్యాలు విక్రయించిన, సేవించిన వారందరిపై చట్టపరమైన చర్యలు తప్పవని విశాఖ పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి హెచ్చరించారు..

## వైకాపా విమర్శలతో ఒరిగేదేమీ లేదు: పార్థసారథి

అమరావతి,డిసెంబర్24: వైకాపా తనచుగా చేస్తున్న విమర్శలతో ఎపికి నష్టమే తప్ప లాభం లేదని సమాచార, పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. ఐదేళ్ల విధ్వంసం నుంచి ఇప్పుడిప్పుడే రాష్ట్రం గాడిలో పడుతోందన్నారు. అసలు పునాదే లేని పరిస్థితుల్లో వైకాపా ఐదేళ్ల విధ్వంసం నుంచి అమరావతిని అభివృద్ధి చేస్తుంటే.. మీరు ఇలా మాట్లాడటం తగదని పేర్కొన్నారు. ఇకపోతే తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్‌కు భాష, యాస, ప్రాసపై పట్టుందని ఇష్టమొచ్చినట్లు మాట్లాడటం తగదని పార్థసారథి అన్నారు. రాష్ట్రం, పెట్టుబడులపై కేసీఆర్ మాట్లాడిన తీరు బాధాకరమని పేర్కొన్నారు. రెండు తెలుగు రాష్ట్రాలు అభివృద్ధి చెందాలన్నదే సీఎం చంద్రబాబు ధ్యేయమని, ఈ విషయాన్ని ఆయన పలుమార్లు చెప్పారని గుర్తు చేశారు. 'ఆంధ్రప్రదేశ్‌కు వస్తున్న పెట్టుబడులపై మీకు ఏమైనా అనుమానాలు ఉంటే, మేం వాటిని పారదర్శకతతో చూపిస్తాం. ఆ పెట్టుబడిదారులు తెలంగాణలో కూడా పెట్టారు.. అది తెలుసుకోండి. హైదరాబాద్ నగరానికి బలమైన పునాది ఉ ంది. దానిని మీరు అభివృద్ధి చేసి ఉండొచ్చన్నారు.

## అధికారంలో ఉన్నప్పుడూ..ఇప్పుడూ విమర్శలే

**టిడిపి ,జనసేనలపై మండిపడ్డ జగన్**

అమరావతి,డిసెంబర్24: టీడీపీ, జనసేన పార్టీల అబద్ధపు ప్రచారాలపై మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తీవ్ర స్థాయిలో స్పందించారు. ఎక్స్ వేదికగా ఆయన చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారాయి. టీడీపీ, జనసేన పార్టీలు అధికారం లోకి రాకముందు కూడా, అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా గత వైసీపీ ప్రభుత్వంపై నిరంతరం ఆరోపణలు చేస్తున్నాయని జగన్ విమర్శించారు. వైసీపీ పాలనలో ఏపీ బ్రాండ్ దెబ్బతిందని, రాష్ట్రం నుంచి పరిశ్రమలు తరలిపోయాయని, పారిశ్రామికవేత్తలు పారిపోయారని, ఎలాంటి పారిశ్రామిక పురోగతి లేదంటూ కావాలనే దుష్ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. అయితే, ఈ ఆరోపణలు నిజమైతే రాష్ట్రంలోని తయారీ, పారిశ్రామిక రంగాల పనితీరు అత్యంత దారుణంగా ఉండేదని జగన్ వ్యాఖ్యానిం చారు. కానీ వాస్తవ గణాంకాలు మాత్రం పూర్తి భిన్నమైన పరిస్థితిని స్పష్టంగా చూపిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. భారత రిజర్వ్ బ్యాంక్ ఈ నెల విడుదల చేసిన అధికారిక గణాంకాల ప్రకారం, 2019–2024 కాలంలో ఉత్పత్తి రంగంలో ఆంధ్రప్రదేశ్ దక్షిణ భారతదేశంలో ప్రథమ స్థానంలో, యావత్ దేశంలో 5వ స్థానంలో నిలిచిందని జగన్ గుర్తుచేశారు. అదే విధంగా, పారిశ్రామిక రంగం మొత్తం పురోగతిలో కూడా ఆంధ్రప్రదేశ్ దక్షిణ భారతంలో నెం.1గా, దేశవ్యాప్తంగా 8వ స్థానంలో నిలిచిందని తెలిపారు. ఇలాంటి గణాంకాలు ఉన్నప్పటికీ బ్రాండ్ ఏపీ నాశనమైందని ఎలా చెబుతారని ప్రశ్నించిన జగన్, ఇది సమర్థవంతమైన పాలన ఫలితమా? లేక కావాలనే చేసిన దుష్ప్రచారమా? అని నిలదీశారు. చివరగా, నిజాలు ఎప్పటికైనా బయటకు వస్తాయని పేర్కొంటూ 'సత్యమేవ జయతే' అంటూ తన వ్యాఖ్యలను ముగించారు.

## రెండోరోజూ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఎసిబి సోదాలు

అమరావతి,డిసెంబర్24: రాష్ట్ర వ్యాప్తంగా రెండోరోజూ ఎసిబి దాడులు కొనసాగాయి. పలువురు సబ్ రిజిస్ట్రా, కార్యాలయ సిబ్బంది ఇళ్లలో సోదాలు కొనసాగించింది. 14 ప్రాంతాల్లో అధికారులు సోదాలు జరిపిని అధికారులు, వాటిలో కొన్ని చోట్ల బుధవారం కూడా సోదాలను కొనసాగించారు. తనిఖీల్లో భాగంగా మొత్తం 4 కేసులు నమోదు చేసినట్లు ఏసీబీ అధికారులు ధ్రువీకరించారు. అనంతపురం సబ్ రిజిస్ట్రార్ ప్రసాద్ బాబు కుమారుడి బ్యాంకు ఖాతాలోని రూ.5 లక్షల నగదు సీజ్ చేశారు. ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నం సబ్ రిజిస్ట్రార్, కార్యాలయ సిబ్బంది ఇంట్లో డాక్యుమెంట్లను పరిశీలించారు. వారికి సంబంధించిన బ్యాంకు ఖాతాలను పరిశీలించారు.

## కావాలనే తమపై నిందలు మోపారు

**ఆరోపణలపై విచారణలో నిజాలు నిగ్గు తేలుతాయి**
**మంత్రి గుమ్మడి సంధ్యారాణి ఆవేదన**

అమరావతి,డిసెంబర్24: రాజకీయంగా ఎదుర్కోలేకే.. తన కుటుంబం, వ్యక్తిగత సహాయకుడి(పీఏ)పై నింద మోపారని ఏపీ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి అన్నారు. ఎలాంటి తప్పు చేయకపోయినా తీవ్ర ఆరోపణలు చేశారని చెప్పారు. వాస్తవాలు తెలుసుకోకుండా కొన్ని ఛానళ్లు నా కుటుంబాన్ని అభాసుపాలు చేశాయని మండిపడ్డారు. నెల రోజుల పాటు నన్ను ఎంతో బాధపెట్టారని ఆమె ఆవేదన చెందారు. నన్ను, నా కుమారుడిని బాధపెట్టిన ఎవర్నీ విడిచిపెట్టేది లేదు. ఆరోపణలపై పూర్తిస్థాయి విచారణ చేయాలని సైబర్ క్రైమ్ అధికారులను కోరానని సంధ్యారాణి తెలిపారు. మంత్రి గుమ్మిడి సంధ్యారాణి వ్యక్తిగత సహాయకుడు (పీఏ) సతీశ్, ఆమె కుమారుడిపై వచ్చిన ఆరోపణలు అవాస్తవమని పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీ మాధవరెడ్డి మంగళవారం స్పష్టం చేశారు. వాట్సప్‌లో అసభ్యకర సమాచారం పంపినట్లు ఓ మహిళ చేసిన ఆరోపణల్లో నిజం లేదని చెప్పారు. ఈ నేపథ్యంలో మంత్రి దీనిపై బుధవారం మాట్లాడారు. నిజాలు తెలుసుకోకుండా బురదజల్లడం సరికాదన్నారు. బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న తమను టార్గెట్ చేయడం దారుణమని అన్నారు.

## ఇప్పటం గ్రామంలో పర్యటించిన పవన్ కళ్యాణ్

**ఇండ్ల నాగేశ్వరమ్మ నివాసానికి వెళ్లి ఆమెకు పరామర్శ**

**కొత్తబట్టలు పెట్టి, 50వేల చెక్కు అందచేత**

**వికాలాంగ మనవడికి లక్ష చెక్కు అందించిన పవన్**

గుంటూరు,డిసెంబర్ 24: గ్రామస్థురాలు ఇండ్ల నాగేశ్వరమ్మకు ఇచ్చిన హామీ మేరకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జిల్లాలోని ఇప్పటం గ్రామంలో బుధవారం పర్యటించారు. ఈ సందర్భంగా వృద్ధురాలు ఇండ్ల నాగేశ్వరమ్మ నివాసానికి వెళ్లి ఆమెను పరామర్శించారు. నీ బిడ్డగా నీ ఇంటికి వచ్చానంటూ నాగేశ్వరమ్మ కాళ్లకు పవన్ నమస్కరించారు. ఆపై వృద్ధురాలికి కొత్త బట్టలు ఇవ్వడంతో పాటు రూ.50 వేల నగదు, వికలాంగుడైన ఆమె మనవడికి లక్ష రూపాయలను డిప్యూటీ సీఎం అందజేశారు. అంతే కాకుండా పవన్ కళ్యాణ్ తన ఎమ్మెల్యే జీతం నుంచి రూ.5 వేలు ప్రతినెల పెన్షన్ రూపంలో వృద్ధురాలికి ఇస్తామని హామీ ఇచ్చారు. అలాగే అనారోగ్యంతో బాధపడుతున్న ఇండ్ల నాగేశ్వరమ్మ కుమారుడు కోసం రూ.3 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్‌ను అందజేశారు. భవిష్యత్తులో అండగా ఉంటామని వృద్ధురాలికి హామీ ఇచ్చారు. ఎప్పుడు ఎలాంటి సహాయం కావాలన్నా పార్టీ ఆఫీస్‌కు రావాలని ఇండ్ల నాగేశ్వరమ్మకు పవన్ కళ్యాణ్ చెప్పారు. పవన్ రాకతో నాగేశ్వరమ్మ సంతోషం వ్యక్తం చేసింది. గత వైసీపీ హయాంలో రోడ్డు విస్తరణ పేరుతో ఇప్పటంలో జనసేన కార్యకర్తల ఇళ్లను కూల్చివేసిన విషయం తెలిసిందే. జనసేన ఆవిర్భావ సభకు భూములు ఇచ్చారనే కక్షతోనే ఇళ్లను కూల్చేశారనే ఆరోపణలు ఉన్నాయి. విషయం తెలిసిన వెంటనే అప్పట్లో గ్రామంలో పర్యటించిన పవన్.. బాధితులకు అండగా నిలిచారు. ఈ క్రమంలో వృద్ధురాలు ఇండ్ల నాగేశ్వరమ్మ కూడా పవన్‌ను కలిశారు. ఎన్నికల్లో గెలిచాక తమ గ్రామానికి రావాలని పవన్‌ను వృద్ధురాలు కోరారు. ఆమెకు ఇచ్చిన మాట ప్రకారం బుధవారం పవన్ ఇప్పటం గ్రామంలో పర్యటించి వృద్ధురాలిని పరామర్శించడంతో పాటు ఆమెకు ఆర్థిక సాయాన్ని అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు



## ఇకపై సినిమా టిక్కెట్ ధరల హేతుబద్దీకరణ

**బడ్జెట్ పేరుతో ఎడాపెడా పెంచకుండా చర్యలు**
**ఆంధ్రప్రదేశ్ సినిమాటోగ్రఫీశాఖ మంత్రి కందుల దుర్గేష్**

అమరావతి,డిసెంబర్24: ప్రతిసారి సినిమా బ్జడెట్ ప్రకారం టికెట్ రేట్లు పెంచుతున్నామని, ఇకపై ఇందుకోసం ఓ నూతన విధానాన్ని రూపొందిస్తామని ఆంధ్రప్రదేశ్ సినిమాటోగ్రఫీశాఖ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. బుధవారం సచివాలయంలో సినిమా టికెట్ల హేతుబద్ధీకరణపై కమిటీ సమావేశమైంది. ఈ సందర్భంగా అనేక అంశాలపై అధికారులతో మంత్రి చర్చించారు. ఇప్పటి వరకూ పాత



జీవో, సినిమా బడ్జెట్ ప్రకారం సినిమా టికెట్ రేట్లు పెంచుతున్నాం. ఇక నుంచి అలా కాకుండా ఓ విధానాన్ని రూపొందించాలని నిర్ణయించాం. అన్నింటికీ కేటగిరీ ప్రకారం సమానంగా టికెట్లు రేట్లు పెంచే విధానాన్ని పరిశీలిస్తున్నాం అని అన్నారు.. సినిమాలకు టికెట్ ధరను ఎంత నిర్ణయించాలనే విషయమై కమిటీ చర్చిస్తోంది. నిర్మాతలు, డిస్ట్రిబ్యూటర్లు, ఎగ్జిబ్యూటర్ల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని తుది నిర్ణయం తీసుకుంటాం. పాన్ ఇండియా సినిమా వల్ల నిర్మాతలకు బడ్జెట్ విపరీతంగా పెరుగుతోంది. నిర్మాతలకు ప్రభుత్వం మద్దతు నిచ్చేలా కమిటీ నిర్ణయం తీసుకుంటుంది. అదే సమయంలో సామాన్యులకూ భారం కాకుండా, సినీ పరిశ్రమకు మేలు జరిగేలా నిర్ణయాలు ఉంటాయని అన్నారు. ఈ సందర్భంగా తెలుగు సినీ దర్శకుడు తేజ మాట్లాడుతూ.. సినిమా థియేటర్‌లో ఉన్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. థియేటర్‌లో టికెట్ ధర కంటే పాప్‌కార్న్ ధర ఎక్కువగా ఉందని, దీనిపై దృష్టిసారించాలి కోరినట్లు వివరించారు. ఓటీటీ పైరసీ వల్ల సినిమా పరిశ్రమ నష్టపోతోందన్న తేజ.. సినిమా ఇండస్ట్రీ వైపు నుంచి తమ అభిప్రాయాన్ని కమిటీలో చెప్పినట్లు పేర్కొన్నారు.

## వాజ్‌పేయ్ ఆశయాలకు అనుగుణంగా మోడి పాలన

**నేటి తరానికి వాజ్‌పేయ్ విలువలు ఆదర్శం**

**నేడు వాజ్‌పేయ్ విగ్రహావిష్కరణ**

**బీజేపీ ఏపీ అధ్యక్షులు పీవీఎన్ మాధవ్**

విజయవాడ,డిసెంబర్ 24: అటల్ మోదీ సుపరిపాలన యాత్రకు ప్రజల నుంచి మంచి స్పందన వచ్చిందని బీజేపీ ఏపీ అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ అన్నారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. ప్రతి జిల్లాలో వాజ్‌పేయి విగ్రహాలను చూసి ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు. నేటి తరానికి వాజ్‌పేయి విలువలు ఆదర్శమని అన్నారు.

వాజ్‌పేయి ఆశయాలకు అనుగుణంగా మోదీ అద్భుతమైన పాలన సాగిస్తూ దేశాన్ని ముందుకు తీసుకువెళుతున్నారని తెలిపారు. 2047 నాటికి వికసిత భారత్, వికసిత్ ఏపీ కోసం అందరం కలిసి పని చేస్తామని స్పష్టం చేశారు.

సుపరిపాలన యాత్రలకు, సభలకు సహకారం అందించిన వారందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. ఈనెల 25న జరిగే వాజ్ పేయి భారీ విగ్రహం ఆవిష్కరణ సభకు పెద్ద ఎత్తున ప్రజలు తరలి రావాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ పిలుపునిచ్చారు.వాజ్‌పేయి గొప్పతనం తెలుసుకుని అందరూ ఆశ్చర్యవ్యక్తం చేస్తున్నారన్నారు. ఈ సుపరిపాలన యాత్ర గురించి సీఎం చంద్రబాబుకు చెప్పిన వెంటనే ఆనందం వెలిబుచ్చారని తెలిపారు. ఈ యాత్రకు కూటమిపరంగా , ప్రభుత్వపరంగా సహకారం అందించారని చెప్పారు. ఈ యాత్రలు, సభల్లో కూటమి పార్టీల నేతలను భాగస్వామ్యం చేశారన్నారు. అటల్, చంద్రబాబులకు మధ్య సన్నిహిత సంబంధాలు ఉన్నాయని తెలిపారు. సైబరాబాద్, శంషాబాద్ ఎయిర్ పోర్ట్‌లకు నాడు వాజ్‌పేయి సహకారం అందించారని గుర్తుచేశారు. సుపరిపాలన యాత్రలో బీజేపీ పాలిత రాష్ట్రాల సీఎంలు, కేంద్ర మంత్రులు, రాష్ట్ర మంత్రులు పాల్గొన్నారన్నారు. వాజ్‌పేయి ఈ దేశానికి చేసిన సేవకు, త్యాగాలను గురించి అందరూ ముక్త కంఠంతో కీర్తిస్తున్నారని తెలిపారు. ఈనెల 25న వాజ్‌పేయి శత జయంతి సందర్భంగా అమరావతిలో స్మృతి వనం, విగ్రహాన్ని ప్రారంభిస్తున్నామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు, పలువురు కేంద్ర మంత్రులు పాల్గొంటారని తెలిపారు.



ధర్మవరం నుంచి అమరావతి వరకు తమ యాత్రకు ప్రజలు నుంచి విశేష ఆదరణ లభించిందన్నారు. జాతీయ రహదారుల నిర్మాణం, గ్రామాలకు రోడ్లు, ఐటీ, టెలికం, పొలిటికల్ కనెక్టివిటీలకు ఆద్యులు వాజ్‌పేయి అని కొనియాడారు. రాయలసీమ, ఉత్తరాంధ్ర, కోస్తా అనే తేడా లేకుండా ప్రజలు నుంచి వస్తున్న స్పందన అపూర్వమన్నారు. నేటి యువతరం, భవిష్యత్తుతరాలు వాజ్‌పేయి గొప్పతనం తెలుసుకోవాలని సూచించారు. తాము ఏర్పాటు చేసిన విగ్రహాలు, యాత్ర ద్వారా వాజ్‌పేయి నుంచి చాలా మంది స్ఫూర్తి పొందుతున్నారన్నారు.

## కానిస్టేబుళ్లను మోసం చేసిన ఎఎస్ఐ

విశాఖపట్టణం,డిసెంబర్24: విశాఖ నగరంలోని గాజువాక పోలీస్‌స్టేషన్‌లో ఏఎస్సైపై కేసు నమోదైంది. 2023లో నలుగురు కానిస్టేబుళ్ల నుంచి అధిక వడ్డీ ఆశ చూపి రూ.15 లక్షల వరకు వసూలుచేసిన ఏఎస్సై మోతుపల్లి నర్సింహరాజుపై కేసు నమోదు చేసినట్లు సీఐ పార్థసారథి తెలిపారు. 2023 జూన్‌లో ట్రాఫిక్ విభాగంలో ఏఎస్సైగా పనిచేస్తున్న నర్సింహరాజు సహచర కానిస్టేబుళ్లు సన్యాసినాయుడు, శేఖర్, త్రినాథ్, రవి, నానాజీల నుంచి రూ.15.30 లక్షలను అధిక వడ్డీ ఆశ చూపి తీసుకున్నాడు. రూ.లక్షకు రూ.10 వేలు చొప్పున రెండు నెలల పాటు వడ్డీ చెల్లించాడు. ఆ తర్వాత నుంచి తాను షేర్‌మార్కెట్‌లో క్రిఎ÷–టో కరెన్సీ ట్రేడింగ్‌లో నష్టపోయానని తప్పించుకుంటూ వచ్చాడు. రోజులు గడిచిపోతున్నా న్యాయం జరగకపోవడంతో కానిస్టేబుల్ సన్యాసినాయుడు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేశారు. ప్రస్తుతం దీనిపై విచారణ చేస్తున్నట్లు సీఐ పార్థసారథి తెలిపారు.



# కోహ్లీ 16 వేల పరుగుల మైలురాయి

భారతదేశ దేశీయ వన్డే టోర్నమెంట్ అయిన విజయ్ హజారే ట్రోఫీలో ఈసారి చాలా మంది సూపర్ స్టార్ ఆటగాళ్లు ఆడుతున్నారు. బుధవారం నుంచే ఈ దేశీయ టోర్నమెంట్ ప్రారంభమైంది. ఈ టోర్నమెంట్‌లో దిగ్గజ బ్యాట్స్‌మెన్ విరాట్ కోహ్లీ ఢిల్లీ జట్టులో సభ్యుడు. ఇక హిట్ మ్యాన్‌గా పేరుగాంచిన రోహిత్ శర్మ ముంబై తరపున ఆడుతున్నాడు. విరాట్ కోహ్లీ ఢిల్లీ తరపున ఆడుతూ 83 బంతుల్లో సెంచరీ సాధించాడు. ఛేజ్ మాస్టర్ ఆంధ్రతో జరిగిన మ్యాచ్ లో 299 పరుగుల లక్ష్యాన్ని ఛేదిస్తూ 9 ఫోర్లు, 3 సిక్సర్ల సహాయంతో సెంచరీ పూర్తి చేశాడు. ఇక ముంబై తరపున సిక్కింతో జరిగిన మ్యాచ్ లో 237 పరుగుల లక్ష్యాన్ని ఛేదిస్తూ రోహిత్ శర్మ 71 బంతుల్లో సెంచరీ సాధించాడు. రోహిత్ కేవలం 94 బంతుల్లో 155 పరుగుల భారీ ఇన్నింగ్స్ ఆడాడు. హిట్ మ్యాన్ బ్యాట్ నుంచి 18 ఫోర్లు, 9 సిక్సర్లు వచ్చాయి. విరాట్ కోహ్లీ 101 బంతుల్లో 131 పరుగులతో నాటౌట్‌గా ఉన్నాడు. అతను 14 ఫోర్లు, 3 సిక్సర్లు కొట్టాడు. ఇంకా ఢిల్లీకి గెలవడానికి 25 పరుగులు కావాల్సిన టైంలో విరాట్ అవుట్ అయ్యాడు. అతని వికెట్‌ను సత్యానారాయణరాజు తీశాడు. ఆ జట్టులో ఆడుతున్న నితీష్ రాణా ఫిఫ్టీ కొట్టాడు.

ఇక రోహిత్ శర్మ జట్టు మ్యాచ్ గెలిచింది. రోహిత్ 155 పరుగులు చేసి క్యాచ్ అవుట్ అయ్యాడు. రోహిత్ కేవలం 61 బంతుల్లోనే సెంచరీ సాధించాడు.

రోహిత్ శర్మ తన సెంచరీ ఇన్నింగ్స్‌లో 8 సిక్సర్లు, 9 ఫోర్లు కొట్టాడు. జైపూర్‌లో జరుగుతున్న ముంబై వర్సెస్ సిక్కిం మ్యాచ్ ను చూడటానికి రోహిత్ శర్మ కోసం చాలా మంది ప్రేక్షకులు తరలివచ్చారు. ఢిల్లీ తరపున కేవలం ఒక పరుగు చేయడంతోనే విరాట్ కోహ్లీ లిస్ట్ ఏ క్రికెట్ లో 16 వేల పరుగులు పూర్తి చేసుకున్నాడు. ఈ మ్యాచ్ కు ముందు వరకు విరాట్ ఖాతాలో 342 లిస్ట్ ఏ మ్యాచ్ లలో 15999 పరుగులు ఉన్నాయి. విరాట్ ఇప్పుడు సచిన్ టెండూల్కర్ తర్వాత లిస్ట్ ఏ మ్యాచ్‌లలో 16 వేల పరుగుల మైలురాయిని అందుకున్న రెండో భారతీయుడిగా నిలిచాడు. ఇక ప్రపంచంలో ఈ ఘనత సాధించిన 9వ బ్యాట్స్ మెన్ గా నిలిచాడు. ఇంగ్లాండ్ మాజీ దిగ్గజం గ్రాహం గూచ్ లిస్ట్ ఏ క్రికెట్ లో అత్యధిక పరుగులు చేసిన రికార్డును కలిగి ఉన్నాడు. గూచ్ ఖాతాలో 22 వేలకు పైగా పరుగులు ఉన్నాయి. దేశీయ 50 ఓవర్ల మ్యాచ్ లు, వన్డే ఇంటర్నేషనల్ పరుగులు లిస్ట్ ఏ మ్యాచ్ లలో చేరుస్తారు.

# ఇషాన్ కిషన్ కేవలం 33 బంతుల్లో సెంచరీ

విజయ్ హజారే ట్రోఫీలో బుధవారం 14 ఏళ్ల వైభవ్ సూర్యవంశీ కేవలం 36 బంతుల్లో సెంచరీ చేసి కొత్త రికార్డు సృష్టించాడు, కానీ కొన్ని గంటల్లోనే జార్ఖండ్ కెప్టెన్ ఇషాన్ కిషన్ వైభవ్ రికార్డును బద్దలు కొట్టాడు. ఇషాన్ కిషన్ కేవలం 33 బంతుల్లో సెంచరీ చేసి తన అద్భుతమైన ఫామ్‌ను కొనసాగించాడు. ఇషాన్ అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోడీ స్టేడియంలో సెంచరీ సాధించాడు. ఆసక్తికరమైన విషయం ఏమిటంటే, విజయ్ హజారేలో అత్యంత వేగవంతమైన సెంచరీ రికార్డు వీరిద్దరి పేరిట



లేదు. బిహార్ కెప్టెన్ సకిబుల్ ఘనీ కేవలం 32 బంతుల్లో సెంచరీ సాధించాడు. విజయ్ హజారే ట్రోఫీలో అత్యంత వేగవంతమైన సెంచరీ రికార్డు సకిబుల్ ఘనీ పేరిట నమోదైంది. ఇషాన్ కిషన్ విధ్వంసకర ఇన్నింగ్స్ సోషల్ మీడియాలో బాగా చర్చనీయాంశమైంది. 27 ఏళ్ల ఇషాన్ కిషన్ కేవలం 39 బంతుల్లో 125 పరుగులతో అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు. ఈ సమయంలో అతని బ్యాట్ నుంచి 7 ఫోర్లు, 14 సిక్సులు వచ్చాయి. కర్ణాటకపై ఇషాన్ స్ట్రైక్ రేట్ 300 కంటే ఎక్కువగా ఉంది. దీంతో అభిమానులు ఈ బ్యాట్స్‌మెన్‌ను 2026 టీ20 ప్రపంచ కప్ కోసం టీమ్ ఇండియాలో ఎంపిక చేయాలని సంతోషిస్తున్నారు. బిహార్ తరపున వైభవ్ సూర్యవంశీ 84 బంతుల్లో 190 పరుగులు చేశాడు. అతని బ్యాట్ నుంచి 16 ఫోర్లు, 15 సిక్సులు వచ్చాయి. బిహార్ కెప్టెన్ సకిబుల్ ఘనీ 40 బంతుల్లో 128 పరుగులతో అజేయంగా నిలిచాడు. అతను 10 ఫోర్లు, 12 సిక్సులు కొట్టాడు. వీరిద్దరితో పాటు ఆయుష్ లోహరుకా 56 బంతుల్లో 116 పరుగులు చేశాడు. ఈ ముగ్గురి సెంచరీల సహాయంతో బీహార్ 50 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 574 పరుగుల భారీ స్కోరు సాధించింది. ఇటీవల సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీని గెలిపించిన ఇషాన్ కిషన్ విజయ్ హజారే ట్రోఫీలో మిడిల్ ఆర్డర్‌లో ఆడాడు. ఆరో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చిన ఇషాన్ కేవలం 39 బంతుల్లో 125 పరుగులు చేశాడు. ఇషాన్ అద్భుతమైన ఇన్నింగ్స్ సహాయంతో జార్ఖండ్ 50 ఓవర్లలో 412 పరుగుల భారీ స్కోరు సాధించింది.

### సెంచరీలతో దుమ్ముదులిపిన

# కోహ్లీ, రోహిత్ శర్మ

### ప్రారంభమైన విజయ్ హజారే ట్రోఫీ

## పరుగుల వరద పారించిన దిగ్గజాలు





భారత దేశవాళీ వన్డే టోర్నమెంట్ విజయ్ హజారే ట్రోఫీ బుధవారం ఘనంగా ప్రారంభమైంది. తొలి రోజే టీమ్ ఇండియా దిగ్గజాలు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ తమ బ్యాట్‌లతో మైదానంలో పరుగుల వరద పారించారు. ఒకవైపు విరాట్ కోహ్లీ అంతర్జాతీయ స్థాయి మైలురాయిని అధిగమించగా, మరోవైపు రోహిత్ శర్మ తన ట్రేడ్ మార్క్ ఇన్నింగ్స్‌తో అభిమానులను ఉర్రూతలూగించారు.ఢిల్లీ తరపున బరిలోకి దిగిన విరాట్ కోహ్లీ ఆంధ్రప్రదేశ్‌తో జరిగిన మ్యాచ్‌లో అద్భుత ప్రదర్శన చేశారు. ఈ మ్యాచ్‌లో కేవలం ఒక్క పరుగు తీయడం ద్వారా విరాట్ లిస్ట్-ఎ క్రికెట్‌లో 16,000 పరుగుల చారిత్రక రికార్డు మైలురాయిని చేరుకున్నారు. సచిన్ టెండూల్కర్ తర్వాత ఈ ఘనత సాధించిన రెండో భారతీయ బ్యాట్స్‌మన్‌గా విరాట్ కోహ్లీ చరిత్ర సృష్టించారు. ప్రపంచవ్యాప్తంగా ఈ మైలురాయిని అందుకున్న 9వ ఆటగాడు కోహ్లీ కావడం విశేషం. 299 పరుగుల లక్ష్యఛేదనలో కోహ్లీ కేవలం 83 బంతుల్లోనే సెంచరీ పూర్తి చేశారు. 110 బంతుల్లో 131 పరుగులు చేసి వెనుదిరిగాడు కోహ్లీ. ఈ మ్యాచ్‌లో ఢిల్లీ టీమ్ 4 వికెట్ల తేడాతో గెలుపొందింది.సిక్కింతో జరిగిన మ్యాచ్‌లో విధ్వంసకర ఇన్నింగ్స్ ఆడారు. కేవలం 61 బంతుల్లోనే సెంచరీ మార్కును అందుకున్న రోహిత్, మొత్తంగా 94 బంతుల్లో 155 పరుగులు (18 ఫోర్లు, 9 సిక్సర్లు) సాధించి ఔట్ అయ్యారు. 237 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని రోహిత్ తన ఒంటిచేత్తో ఛేదించి ముంబైకి ఘనవిజయాన్ని అందించారు. జైపూర్‌లో జరిగిన ఈ మ్యాచ్‌లో రోహిత్‌ను చూడటానికి వేలాదిగా అభిమానులు తరలివచ్చారు. ప్రపంచ వ్యాప్తంగా ఈ మైలురాయిని అందుకున్న 9వ ఆటగాడు కోహ్లీ కావడం విశేషం. 299 పరుగుల లక్ష్యఛేదనలో కోహ్లీ కేవలం 83 బంతుల్లోనే సెంచరీ పూర్తి చేశారు. 110 బంతుల్లో 131 పరుగులు చేసి వెనుదిరిగాడు కోహ్లీ. ఈ మ్యాచ్‌లో ఢిల్లీ టీమ్ 4 వికెట్ల తేడాతో గెలుపొందింది.మరోవైపు విజయ్ హజారే ట్రోఫీలో భాగంగా ముంబై జట్టు తరపున ఆడుతున్న రోహిత్ శర్మ, సిక్కింతో జరిగిన మ్యాచ్‌లో విధ్వంసకర ఇన్నింగ్స్ ఆడారు. కేవలం 61 బంతుల్లోనే సెంచరీ మార్కును అందుకున్న రోహిత్, మొత్తంగా 94 బంతుల్లో 155 పరుగులు (18 ఫోర్లు, 9 సిక్సర్లు) సాధించి ఔట్ అయ్యారు. 237 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని రోహిత్ తన ఒంటిచేత్తో ఛేదించి ముంబైకి ఘనవిజయాన్ని అందించారు. జైపూర్‌లో జరిగిన ఈ మ్యాచ్‌లో రోహిత్‌ను చూడటానికి వేలాదిగా అభిమానులు తరలివచ్చారు. దేశీయ 50 ఓవర్ల టోర్నమెంట్లు (విజయ్ హజారే వంటివి), అంతర్జాతీయ వన్డేలు రెండింటినీ కలిపి 'లిస్ట్-ఎ' క్రికెట్‌గా పరిగణిస్తారు. ఇందులో అత్యధిక పరుగుల రికార్డు ఇంగ్లాండ్ దిగ్గజం గ్రాహం గూచ్ (22,000 పైచిలుకు) పేరిట ఉంది. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ ఇద్దరు కలిసి తమ జట్ల కోసం ఇరువురు సెంచరీలతో ఆకట్టుకున్నారు. ఈ ఇద్దరు దిగ్గజాలు ఫామ్‌లోకి రావడం భారత క్రికెట్ అభిమానులకు పెద్ద పండగ లాంటి వార్త.

# 36 బంతుల్లో సెంచరీ.. 54 బంతుల్లో 150..

### విజయ్ హజారే ట్రోఫీలో వైభవ్ సూర్యవంశీ బీభత్సం

బీహార్ సంచలనం 14 ఏళ్ల వైభవ్ సూర్యవంశీ దేశవాళీ క్రికెట్‌లో మరోసారి చరిత్ర సృష్టించాడు. విజయ్ హజారే ట్రోఫీ 2025-26లో భాగంగా అరుణాచల్ ప్రదేశ్‌తో జరిగిన మ్యాచ్‌లో వైభవ్ ఆకాశమే హద్దుగా చెలరేగిపోయాడు. ఈ క్రమంలో దక్షిణాఫ్రికా దిగ్గజం ఏబీ డివిలియర్స్ పేరిట ఉన్న వరల్డ్ రికార్డును కేవలం 10 బంతుల తేడాతో బద్దలు కొట్టాడు. రాంచీలోని జేఎస్‌సీఏ ఓవల్ మైదానంలో అరుణాచల్ ప్రదేశ్‌పై వైభవ్ సూర్యవంశీ



విధ్వంసం సృష్టించాడు. కేవలం 84 బంతుల్లో 190 పరుగులు చేసి అవుట్ అయ్యాడు. ఈ మెరుపు ఇన్నింగ్స్‌లో 16 ఫోర్లు, 15 భారీ సిక్సర్లు ఉన్నాయి. 226 స్ట్రైక్ రేట్‌తో బ్యాటింగ్ చేసిన వైభవ్, కేవలం 36 బంతుల్లోనే తన సెంచరీ పూర్తి చేశాడు. ఇది విజయ్ హజారే ట్రోఫీ చరిత్రలో రెండో వేగవంతమైన సెంచరీగా రికార్డులకు ఎక్కింది. కొద్దిలో డబుల్ సెంచరీ మిస్ అయినప్పటికీ, అతను సృష్టించిన ప్రభంజనం మాత్రం మామూలుగా లేదు. లిస్ట్-ఏ క్రికెట్‌లో అతివేగంగా 150 పరుగుల మార్కును అందుకున్న ఆటగాడిగా వైభవ్ సూర్యవంశీ ఇప్పుడు చరిత్ర సృష్టించాడు. గతంలో ఈ రికార్డు ఏబీ డివిలియర్స్ పేరిట ఉండేది. డివిలియర్స్ 2015 ప్రపంచకప్‌లో వెస్టిండీస్‌పై 64 బంతుల్లో 150 పరుగులు పూర్తి చేశాడు. అయితే, వైభవ్ కేవలం 54 బంతుల్లోనే 150 పరుగుల మైలురాయిని చేరుకుని, డివిలియర్స్ కంటే 10 బంతులు తక్కువ ఆడి ఈ వరల్డ్ రికార్డును తన సొంతం చేసుకున్నాడు. కేవలం 14 ఏళ్ల 272 రోజుల వయసులోనే లిస్ట్-ఏ క్రికెట్‌లో సెంచరీ సాధించిన అతి పిన్న వయస్కుడైన ఆటగాడిగా వైభవ్ ప్రపంచ రికార్డు సృష్టించాడు. ఇప్పటి వరకు ఏ ప్రొఫెషనల్ వన్డే టోర్నీలోనూ ఇంత చిన్న వయసులో ఎవరూ సెంచరీ చేయలేదు. ఇటీవలే ఐపీఎల్ వేలంలో రాజస్థాన్ రాయల్స్ జట్టు ఇతడిని భారీ ధరకు కొనుగోలు చేయగా, ఈ ఇన్నింగ్స్‌తో తానెందుకు స్పెషలో వైభవ్ మరోసారి నిరూపించుకున్నాడు. అండర్-19 ఆసియా కప్ ఓటమి బాధ నుంచి త్వరగానే కోలుకుని, సీనియర్ స్థాయిలో ఈ అద్భుత ప్రదర్శన చేయడం విశేషం.



# సందిగ్ధంలో పడిన యష్ దయాళ్ భవిష్యత్తు

ఐపీఎల్ 2025లో ఆర్‌సీబీ విజయంలో కీలక పాత్ర పోషించి, ఆ తర్వాత 2026 సీజన్ కోసం రూ. 11 కోట్లకు పైగా భారీ ధరతో రిటైన్ అయిన యష్ దయాళ్ ఇప్పుడు తీవ్రమైన చట్టపరమైన ఇబ్బందులను ఎదుర్కొంటున్నాడు. జైపూర్‌లోని ఒక మైనర్ బాలిక చేసిన ఫిర్యాదు మేరకు నమోదైన కేసులో, బెయిల్ కోసం యష్ చేసిన ప్రయత్నాలు విఫలమయ్యాయి. జైపూర్ పోక్సో కోర్టు అతని పిటిషన్‌ను కొట్టివేయడం ఇప్పుడు క్రికెట్ వర్గాల్లో సంచలనంగా మారింది. రాజస్థాన్‌కు చెందిన ఒక 17 ఏళ్ల బాలిక యష్ దయాళ్‌పై తీవ్ర ఆరోపణలు చేసింది. క్రికెట్ కెరీర్‌లో సహాయం చేస్తానని నమ్మించి, ఎమోషనల్‌గా బ్లాక్‌మెయిల్ చేస్తూ గత రెండేళ్లుగా తనపై లైంగిక దాడికి పాల్పడ్డాడని బాధితురాలు ఫిర్యాదులో పేర్కొంది. యష్ దయాళ్‌పై ఇది రెండో కేసు. ఇప్పటికే ఉత్తరప్రదేశ్‌లోని ఘజియాబాద్‌లో ఒక మహిళను పెళ్లి పేరుతో మోసం చేశాడనే ఆరోపణలపై ఇందిరాపురం పోలీస్ స్టేషన్‌లో సెక్షన్ 69 కింద కేసు నమోదైంది. జైపూర్ కేసులో బాధితురాలు మైనర్ కావడంతో పోలీసులు అత్యంత కఠినమైన పోక్సో చట్టం కింద ఎఫ్‌ఐఆర్ నమోదు చేశారు. జైపూర్ కోర్టులో విచారణ సందర్భంగా యష్ దయాళ్ తరపు న్యాయవాదులు.. ఇది తప్పుడు కేసు అని, కక్షపూరితంగానే పెట్టారని వాదించారు. అయితే, ప్రాథమిక ఆధారాలను పరిశీలించిన ధర్మాసనం, బాధితురాలు మైనర్ కావడంతో ఈ కేసు తీవ్రతను పరిగణనలోకి తీసుకుని బెయిల్ ఇవ్వడానికి నిరాకరించింది. అంతకుముందు రాజస్థాన్ హైకోర్టు కూడా అతనికి స్టే ఇవ్వడానికి నిరాకరించిన సంగతి తెలిసిందే.యష్ దయాళ్‌పై ఇన్ని ఆరోపణలు ఉన్నప్పటికీ, ఆర్‌సీబీ యాజమాన్యం అతన్ని రిటైన్ చేసుకోవడంపై సోషల్ మీడియాలో భారీ ఎత్తున విమర్శలు వస్తున్నాయి. తీవ్రమైన నేరారోపణలు ఎదుర్కొంటున్న ఆటగాడిని జట్టులో ఉంచుకోవడంపై అభిమానులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఒకవేళ పోలీసులు అరెస్ట్ చేస్తే లేదా విచారణ వేగవంతమైతే, ఐపీఎల్ 2026 నుంచి యష్ దయాళ్‌ను తప్పించే అవకాశం ఉంది. ఇప్పటికే యూపీ టీ20 లీగ్ నుంచి అతన్ని నిషేధించినట్లు వార్తలు వచ్చాయి. మైదానంలో వికెట్లు పడగొట్టి హీరోగా మారిన యష్ దయాళ్, ఇప్పుడు కోర్టు మెట్లు ఎక్కాల్సిన పరిస్థితి వచ్చింది. చట్టం తన పని తాను చేసుకుపోతుందని కోర్టులు స్పష్టం చేస్తున్న వేళ, ఈ యువ క్రికెటర్ భవిష్యత్తు ఇప్పుడు సందిగ్ధంలో పడింది. దీనిపై ఆర్‌సీబీ ఫ్రాంచైజీ అధికారికంగా ఎలా స్పందిస్తుందో వేచి చూడాలి.

# సూర్యకుమార్ వల్లే శుభ్‌మన్ గిల్‌పై వేటు

### మాజీ క్రికెటర్ రాబిన్ ఊతప్ప విమర్శ

టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ కారణంగానే శుభ్‌మన్ గిల్‌పై వేటు పడిందని మాజీ క్రికెటర్ రాబిన్ ఊతప్ప అన్నాడు. ఇద్దరూ ఫామ్‌లో లేని ఆటగాళ్లను కొనసాగించడం జట్టుకు శ్రేయాస్కారం కాదనే భారత సెలెక్టర్లు ఈ నిర్ణయం తీసుకున్నారని అభిప్రాయపడ్డాడు. ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026 బరిలోకి దిగే భారత జట్టును ఇటీవల బీసీసీఐ ప్రకటించిన సంగతి తెలిసిందే.రెగ్యులర్ టీ20 టీమ్‌లో రెండు మార్పులు చేసిన సెలెక్టర్లు.. మిగతా జట్టును కొనసాగించారు. పేలవ ఫామ్‌తో ఇబ్బంది పడిన వైస్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌ను తప్పించి ఇషాన్ కిషన్‌ను బ్యాకప్ వికెట్ కీపర్ కమ్ ఓపెనర్‌గా ఎంపిక చేశారు. జితేశ్ శర్మను తప్పించి రింకూ సింగ్‌ను తీసుకున్నారు. అక్షర్ పటేల్‌కు తిరిగి వైస్ కెప్టెన్సీ బాధ్యతలు అప్పగించారు. తాజాగా ఈ టీమ్ గురించి మాట్లాడిన



రాబిన్ ఊతప్ప.. సూర్య వల్లే గిల్‌పై పక్కనపెట్టాల్సి వచ్చిందన్నాడు. 'ప్రపంచకప్ నేపథ్యంలో జట్టులో ఫామ్‌లో లేని ఒక్క ఆటగాడిని మాత్రమే కొనసాగించవచ్చు. అంతకంటే ఎక్కువ మందిని తీసుకుంటే జట్టుకు ఇబ్బందులు ఎదురవుతాయి. సూర్యకుమార్ యాదవ్ ఈ మధ్య అంతగా పరుగులు చేయడం లేదు. అందుకే శుభ్‌మన్ గిల్ జట్టులో చోటు దక్కలేదని నా అభిప్రాయం. సూర్య ఫామ్‌లో లేడని నేను చెప్పలేను. కానీ అతను పరుగులు చేయడం లేదు. శుభ్‌మన్ గిల్ మాత్రం ఫామ్‌లో లేడు. అతను పరుగులు చేయడానికి ఇబ్బంది పడుతున్నాడు. శుభ్‌మన్ గిల్ కాస్త గందరగోళంగా కనిపిస్తున్నాడు. సౌతాఫ్రికాతో సిరీస్‌లో లుంగి ఎంగిడి అద్భుతంగా బౌలింగ్ చేశాడు. అతను శుభ్‌మన్ గిల్‌ను తన బంతులతో ఇబ్బంది పెట్టాడు.టీ20 ప్రపంచకప్ జట్టును చూసి నేను షాకయ్యా. నిద్రలోంచి మేల్కొని నా ఫోన్ చూశాం. నేను చాలా ఆనందపడ్డా. వారు నిజంగా అద్భుతమైన జట్టును ఎంపిక చేశారు. అయితే వారు ముందుగా గిల్‌ను టీ20 జట్టుకు వైస్ కెప్టెన్‌గా ప్రకటించకుండా ఉండాల్సింది.'అని రాబిన్ ఊతప్ప అభిప్రాయపడ్డాడు.

# నా ఫేవరేట్ హీరోయిన్ కాజల్

### టీమిండియా స్టార్ ఆల్‌రౌండర్ నితీష్ కుమార్ రెడ్డి

టీమిండియా స్టార్ ఆల్‌రౌండర్, తెలుగు తేజం నితీష్ కుమార్ రెడ్డి తన ఫేవరేట్ హీరోయిన్ కాజల్ అగర్వాల్ అని తెలిపాడు. తాజాగా పాన్ ఇండియా మూవీ ఛాంపియన్ ప్రమోషన్ కార్యక్రమంలో పాల్గొన్న నితీష్ కుమార్ రెడ్డి.. ఈ విషయాన్ని వెల్లడించాడు. ఛాంపియన్ హీరో రోషన్‌తో నితీష్ కుమార్ రెడ్డి సరదాగా చిట్ చాట్ చేశాడు. ఈ మూవీకి సంబంధించిన విషయాలతో పాటు వ్యక్తిగత ఇష్టాల గురించి మాట్లాడుకున్నారు. క్రిస్మస్ సందర్భంగా ఛాంపియన్ రిలీజ్ అవుతుందని రోషన్ చెప్పగా.. తప్పకుండా చూస్తానని నితీష్ తెలిపాడు. ఈ ఇద్దరు స్నేహితుల్లా చాలా సరదాగా చిట్ చాట్ చేశారు.

# ఆ మాటలు నన్ను వెంటాడాయి

## 36 గంటలు నిద్ర పట్టలేదు"..

## దండోరా ప్రీ-రిలీజ్ ఈవెంట్‌లో చేసిన వ్యాఖ్యలపై ప్రెస్ మీట్ పెట్టి క్షమాపణ చెప్పిన శివాజీ

దండోరా ప్రీ-రిలీజ్ ఈవెంట్‌లో తాను చేసిన వ్యాఖ్యలపై నటుడు శివాజీ ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్‌లో మీడియాతో మాట్లాడారు. ఆ సందర్భంగా ఆయన భావోద్వేగంతో క్షమాపణ చెప్పారు. వేదికపై తాను రెండు అనుచితమైన పదాలు ఉపయోగించినందుకు తీవ్రంగా పశ్చాత్తాపపడుతున్నానని శివాజీ తెలిపారు. స్టేజ్‌పై నుంచి దిగిన వెంటనే తన తప్పు ఎంత పెద్దదో తనకు అర్థమైందని, ఆ మాటలు చెప్పడం పూర్తిగా తప్పేనని ఆయన అంగీకరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రెస్‌మీట్‌లో నటుడు



శివాజీ మాట్లాడుతూ ''నేను ఆరోజు స్టేజీ మీద ఉన్న నా తోటి నటీనటులకు, ఆడబిడ్డలకు క్షమాపణలు చెబుతున్నాను. ఆ రెండు పదాలను మాట్లాడకుండా ఉండాల్సింది. జీవితంలో అలా పదాలను ఎప్పుడూ దొర్లలేదు. నేను ఇక్కడకు వచ్చి 30 సంవత్సరాలవుతుంది. అన్నేళ్లు పాలిటిక్స్‌లో ఉన్నప్పటికీ ఏరోజు కూడా ఏ మహిళనైనా, పార్టీనైనా హద్దు దాటి మాట్లాడలేదు. అలాంటి భగవంతుడు ఎందుకో అలా చేశాడు. పదాలు అలా దొర్లిపోయాయి. ఆ విషయంలో చాలా బాధపడ్డాను. కార్యక్రమం నుంచి బయటకు రాగానే గెస్ట్‌తో అన్నాను. అబ్బాయ్.. దొర్లేశానని అన్నాను. ఆ రెండు పదాలకు మీ అందరికీ సిన్సియర్‌గా క్షమాపణలు చెబుతున్నాను. నేను ఇచ్చిన స్టేట్‌మెంట్‌కు కట్టుబడే ఉన్నాను. దాంట్లో ఎవరికీ భయపడేది లేదు. ఆ రెండు పదాలు మాత్రం అన్‌పార్లమెంటరీ వర్డ్స్. కాబట్టి నా గుండె సాక్షిగా చెబుతున్నాను. చాలా బాధపడుతున్నాను. అలా మాట్లాడటం తప్పు. నేను 36 గంటలైంది. సరిగ్గా నిద్రపోయి.. నాపై నమ్మకంతో నిర్మాత నాకు అవకాశం ఇస్తే.. ఇలా ఎందుకు జరిగిందని నాలోనే అంతర్మథనానికి లోనయ్యాను. అందుకనే రాలేకపోయాను. దండోరా సినిమా రేపు (డిసెంబర్ 25) రిలీజ్ అవుతుంది కాబట్టి సినిమా ప్రమోషన్‌కు వస్తానని ప్రొడ్యూసర్‌గారికి చెప్పాను. రేపు విడుదలవుతున్న దండోరా సినిమాను మీకు దగ్గరగా ఉన్న థియేటర్స్‌లో చూడండి. సమాజాన్ని పట్టి పీడిస్తోన్న కుల వ్యవస్థ మీద.. ప్రేమ పట్ల వ్యతిరేకత తరతరాలుగా నడుస్తోంది.. భవిష్యత్తులోనూ నడుస్తుంది. వాటిని గట్టిగా స్పృశిస్తూ.. అలాగే అసమానతలపై తీసిన సినిమా. అయినా మనుషులు మారరు. ఎన్నోసార్లు చెప్పే ఉంటారు. అయినా మనుషులు మారరు. మారతారనే ఆశతో పని చేసుకుంటూ వచ్చే తరాలకు మంచిని అందించాలనే ఉద్దేశంతో, మంచి కథతో చేసిన సినిమా. కథ, నిజమైన కొన్ని ఘటనలతో సినిమా చేశాను. ఈ సినిమాకు పని చేసిన ఆర్ట్ డైరెక్టర్స్ అయితే ఆ నెటివిటీని, 1998-2000 కాలాన్ని కొన్ని ఘటలను బేస్ చేసుకుని మంచి ప్రేమ కథను, కుల వ్యవస్థను స్పృశిస్తూ చేసిన సినిమా దండోరా. మంచి సినిమాను అందించిన దర్శకుడు, నిర్మాతకు పేరు పేరునా ధన్యవాదాలు. ఇక నేను వ్యక్తిగతంగా కొన్ని విషయాలు మాట్లాడాలనుకుంటున్నాను. నా కన్నా ముందు చాలా మంది గొప్ప జర్నలిస్టులు తెలుగు జాతి మొత్తం వాళ్ల మాటల్ని వింటూ.. సంస్కృతిని ముందుకు తీసుకెళ్లాలనే ఆరాటంతో పని చేస్తోన్న చాగంటి కోటేశ్వరరావు, అలాగే గరికపాటిగారి ప్రవచనాల్లో స్త్రీ పట్ల, స్త్రీకున్న ప్రాముఖ్యత పట్ల వాళ్లు మాట్లాడిన సందర్భాలున్నాయి. సినిమా ఇండస్ట్రీలో అలాంటివి చేయొద్దు మీరు. సినిమాల్లో ఎలాగైనా చేసుకోవచ్చు. కానీ బయట అలాంటివి చేయటం వల్ల, ఉండటం వల్ల, కట్టు బొట్టు వల్ల బయటకు వచ్చినప్పుడు మీరు ఇబ్బందులకు గురవుతారని ఎంతో మంది పదే పదే పెద్దవాళ్లు, సంస్కృతి సంప్రదాయాల పట్ల అవగాహన ఉన్నవాళ్లు జనరేషన్స్‌కు చెబుతూ వచ్చారు. నేను అలా మాట్లాడటానికి కారణం. ఇటీవల లులూ మాల్‌లో నిధి అగర్వాల్ పడ్డ వేదన.. తను కారులోకి వచ్చిన తర్వాత ఎంత ఇబ్బందికరంగా ఫీల్ అయ్యిందో నా మైండ్‌లో నుంచి పోలేదు. ఆ తర్వాత సమంతగారు కూడా అలాంటి ఇబ్బందే పడ్డారు. నేను ఇండస్ట్రీలోకి వచ్చిన తర్వాత 90 శాతం మంది ఫిమేల్ ఆర్టిస్టులు జయసుధగారు, విజయశాంతిగారు, రమ్యకృష్ణగారు..కట్టుకున్న మోడల్ చీరలని చెప్పి షాప్స్‌లో అమ్మేవారు. నేను ఈ డ్రెస్సులు వేసుకోండి.. ఆ డ్రెస్సులు వేసుకోండి.. మీరు కప్పేసుకోండని ఎవరికీ చెప్పలేదు. నేను ఎవర్నీ చెప్పటానికి. సమాజంలో ఏ రుగ్మత వచ్చినా కానీ.. సమాజం సినిమా వల్ల చెడిపోతుందని, మీరు వేసుకునే డ్రెస్సుల వల్ల చెడిపోతుందని అంటున్నారు. సినిమా వల్లనే ప్రపంచం నాశనం అవుతుందనే మాటలు వింటున్నాం. ఇక్కడే బ్రతికి, ఇక్కడ వచ్చిన డబ్బులతోనే నా పిల్లలను చదివించుకుంటున్నా. సినిమాను ఎవరూ ఏమీ అనకూడదనే ఆలోచనతో మాట్లాడానంతే. అసలు ఆ రెండు పదాలను నా నోటి నుంచి ఎందుకొచ్చాయనేది ఇప్పటికీ నమ్మబుద్ధి కావటం లేదు. ఈ విషయంలో నా భార్యకు నేను ముందు క్షమాపణలు చెప్పాను. అసలు ఏ స్టేటస్‌లో ఈ మాటలు మాట్లాడావని అంది. రేపు నా పిల్లలు వాళ్ల ఫ్రెండ్స్ దగ్గర ఇబ్బంది పడకూడదు. రాత్రి పన్నెండు తర్వాత ట్వీట్స్ చిన్మయిగారికి, అనసూయగారికి ట్యాగ్ చేస్తున్నారు. ఎందుకు చేస్తున్నారో నాకు అర్థం కాలేదు. మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్‌కు, ఏపీ ప్రభుత్వానికి, తెలంగాణ ప్రభుత్వానికి, మహిళా కమీషన్‌కు లేఖలు పంపేశారు. నన్ను ఒక్క మాట కూడ అడగలేదు. సుప్రియగారు మాత్రమే మాట్లాడారు. నేను ఆమెకు సారీ చెప్పాను. తప్పుగా మాట దొర్లిందని చెప్పాను. ఆమె అర్థం చేసుకున్నారు. మనం అందరం బూతులు మాట్లాడుకుంటాం. కానీ స్టేజ్‌పై ఉన్నప్పుడు, మాట్లాడేటప్పుడు ఓ పద్ధతి ఉంటుంది. నేను ఎవరితోనూ మిస్ బిహేవ్ చేయలేదు. ఇప్పటికీ భూమికగారితో మాట్లాడుతాను. ఆమెను మేడమ్ అనే పిలుస్తాను. లయను లయమ్మ అంటాను. రంభగారు, సంఘవిగారితో చేశాను. ఏరోజు ఎవరితోనూ మిస్ బిహేవ్ చేయలేదు. ఎందుకంటే ఏదో ఒకరోజు ఇదే మనకు గుదిబండై కూర్చుంటుంది. జరిగిన తప్పుకి వివరణ ఇవ్వాల్సిన బాధ్యత నాపై ఉంది. నేను మాట్లాడిన ఇంటెన్షన్ వేరు. జడ్జ్ అయినా ఎవరైనా ఇంటెన్షన్ చూస్తారు. నాకంటే పెద్ద పదాలను ఎవరూ వాడలేదు.



# 'ఫంకీ' చిత్రం నుంచి తొలి పాట 'ధీరే ధీరే' విడుదల

వైవిధ్యమైన చిత్రాలతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న కథానాయకుడు విశ్వక్ సేన్, హాస్య చిత్రాలకు చిరునామాగా మారిన దర్శకుడు కె.వి. అనుదీప్ కలయికలో వస్తున్న చిత్రం 'ఫంకీ'. ఇప్పటికే విడుదలైన టీజర్‌కు ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందన లభించింది. తాజాగా ఈ చిత్రం నుంచి మొదటి గీతంగా 'ధీరే ధీరే' విడుదలైంది. 'ఫంకీ' చిత్రానికి సంగీత సంచలనం భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తున్నారు. తొలి పాట 'ధీరే ధీరే'కి అద్భుతమైన సంగీతం అందించి, విడుదలైన తక్షణమే శ్రోతల మనసులో చోటు సంపాదించుకునేలా చేశారు. ఈ మధురమైన పాటను సంజిత్ హెగ్డే, రోహిణి సోరట్ ఆలపించగా, దర్శకుడు కె.వి. అనుదీప్ సాహిత్యం అందించడం విశేషం. వినసొంపుగా ఉన్న ఈ 'ధీరే ధీరే' మెలోడి, వినగానే శ్రోతల అభిమాన గీతంగా మారిపోయేలా ఉంది. విశ్వక్ సేన్, కయాదు లోహార్ జోడి పాటకు మరింత అందాన్ని తీసుకొచ్చింది. పాటలో కొత్తదనం ఉట్టిపడటమే కాకుండా, యువతకు చేరువయ్యేలా ఉంది. భీమ్స్ సిసిరోలియో శైలి సంగీతానికి శ్రోతలలో ఉండే ఆదరణ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరంలేదు. ఆ అంచనాలకు ఏ మాత్రం తగ్గకుండా, ఆయన శైలిలో సాగిన ఈ 'ధీరే ధీరే' పాట తక్షణ చార్ట్‌బస్టర్‌గా నిలిచింది. నవ్వులు, గందరగోళం, స్వచ్ఛమైన వినోదానికి పేరుగాంచిన అద్భుతమైన కలయికలో 'ఫంకీ' రూపుదిద్దుకుంటోంది. దర్శకుడు కె.వి. అనుదీప్ తన శైలి కామెడీ విందుతో తిరిగి వచ్చారు. ఈసారి రెట్టింపు నవ్వులతో ప్రేక్షకులను కడుపుబ్బా నవ్వించడానికి సిద్ధమవుతున్నారు. అనుదీప్ దర్శకత్వం అంటే వినోదం ఏ స్థాయిలో ఉంటుందో తెలిసిందే. 'జాతిరత్నాలు' సినిమాతో సంచలనాలు సృష్టించిన ఆయన.. మరోసారి విభిన్నమైన కథాంశం, కట్టిపడేసే హాస్యంతో ప్రేక్షకుల మనసు దోచుకోనున్నారు. భీమ్స్ సిసిరోలియో సంగీతం ఈ చిత్రానికి అదనపు ఆకర్షణగా నిలవనుంది. కాలు కదిపే పాటలతో అలరించడానికి సిద్ధమవుతున్నారు. ఇప్పటికే తొలి పాట 'ధీరే ధీరే'తో ఆ విషయాన్ని రుజువు చేశారు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో ప్రముఖ నిర్మాణ సంస్థలు సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగ వంశీ, సాయి సౌజన్య ఎక్కడా రాజీ పడకుండా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. భారీతనానికి, విజయవంతమైన చిత్రాలకు పేరుగాంచిన నిర్మాణ సంస్థల నుంచి వస్తున్న సినిమా కావడంతో 'ఫంకీ'పై సహజంగానే భారీ అంచనాలు ఏర్పడ్డాయి. ఆ అంచనాలకు ఏ మాత్రం తగ్గకుండా 'ఫంకీ' చిత్రం ప్రేక్షకులకు నవ్వుల విందుని అందిస్తుందని చిత్ర బృందం హామీ ఇచ్చింది. విశ్వక్ సేన్-కయాదు లోహార్ సరికొత్త జోడి, విభిన్న పాత్రలు, ఉత్సాహభరితమైన సంగీతం, కడుపుబ్బా నవ్వించే హాస్యానికి పేరొందిన దర్శకుడు.. ఈ అన్ని అంశాలతో 'ఫంకీ' చిత్రం వెండితెరపై అపరిమిత వినోదాన్ని అందించేందుకు సిద్ధమవుతోంది. ప్రేమికుల దినోత్సవం కానుకగా ఒకరోజు ముందుగా ఫిబ్రవరి 13న థియేటర్లలో అడుగుపెడుతున్న 'ఫంకీ' చిత్రం, ప్రేక్షకులకు వినోదాల విందుని అందించనుంది.

# 'శంబాల' ప్రీమియర్లకు మంచి రెస్పాన్స్ వస్తోంది..

## మా చిత్రం అందరినీ ఆకట్టుకునేలా ఉంటుంది – హీరోయిన్ అర్చన ఐయ్యర్

వెర్సటైల్ యాక్టర్ ఆది హీరోగా షైనింగ్ పిక్చర్స్ బ్యానర్ మీద మహీధర్ రెడ్డి, రాజశేఖర్ అన్నభిమోజు నిర్మించిన చిత్రం 'శంబాల : ఎ మిస్టిక్ వరల్డ్'. ఈ మూవీకి యుగంధర్ ముని దర్శకత్వం వహించారు.

ఈ సినిమాకు శ్రీ చరణ్ పాకాల సంగీతాన్ని అందించారు. ఈ చిత్రాన్ని డిసెంబర్ 25న భారీ ఎత్తున రిలీజ్ చేయబోతోన్నారు. ఇప్పటి వరకు 'శంబాల' నుంచి వచ్చిన ప్రతీ కంటెంట్ ఆడియెన్స్‌ని ఆకట్టుకున్నాయి. ఇక ఈ క్రమంలో ప్రమోషన్స్‌లో భాగంగా హీరోయిన్ అర్చన ఐయ్యర్ మీడియాతో ముచ్చటించారు. ఈ క్రమంలో ఆమె చెప్పిన సంగతులివే..

**మీ నేపథ్యం గురించి చెప్పండి?**

నేను తెలుగమ్మాయినే. మాది చిత్తూరు జిల్లానే. కానీ విద్యాభ్యాసం అంతా బెంగళూరులోనే జరిగింది. నా మాతృభాష తెలుగే.

**'శంబాల' ప్రీమియర్లకు వస్తున్న రెస్పాన్స్ గురించి చెప్పండి?**

'శంబాల'కు మంచి స్పందన వస్తోంది. వేసిన ప్రతీ ప్రీమియర్ హౌస్ ఫుల్ అవుతోంది. చాలా చోట్ల ఆడియెన్స్ భయపడిపోతున్నారు.

**దేవి పాత్ర గురించి చెప్పండి?**

'శంబాల'లో నా పాత్రను ఆడియెన్స్ బాగా ఆదరిస్తున్నారు. నేను కనిపించిన ప్రతీ సారి ఆడియెన్స్ హ్యాపీగా ఫీలవుతున్నారు. ఆదితో నా కాంబినేషన్ సీన్లకు మంచి రెస్పాన్స్ వస్తోంది. ఇప్పటికే చాలా మంది దర్శకులు ఫోన్ చేసి అభినందిస్తున్నారు.

**'శంబాల' కథను డైరెక్టర్ చెప్పినప్పుడు మీకు ఎలాంటి ఫీలింగ్ కలిగింది?**

'శంబాల' నెరేషన్ పూర్తిగా వినకుండానే ఓకే చేశాను. ఇందులో స్క్రీన్ ప్లే అద్భుతంగా ఉంటుంది. రొమాంటిక్ పాటలు, స్టెప్పులు వేసే పాత్ర కాదని ముందే చెప్పారు. ఇలాంటి డిఫరెంట్ పాత్ర నా కెరీర్ ఆరంభంలోనే రావడం ఆనందంగా ఉంది.

**'శంబాల' విషయంలో నిర్మాతల సపోర్ట్ గురించి చెప్పండి?**

మా నిర్మాతలు మాకెంతో సపోర్ట్



చేశారు. మధ్యలో బడ్జెట్ పెరిగినా కూడా ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా 'శంబాల'ని గ్రాండ్‌గా నిర్మించారు. మా ఆర్టిస్టులందరినీ ఎంతో బాగా చూసుకున్నారు. వారిచ్చిన సహకారంతోనే అందరం బాగా నటించగలిగాం.

**ఆది గారితో వర్క్ ఎక్స్‌పీరియెన్స్ గురించి చెప్పండి?**

ఆది గారితో వర్క్ చేయడంతో చాలా విషయాల గురించి తెలుసుకున్నాను. ఆయనెంతో డౌన్ టు ఎర్త్. ఎంతో తక్కువ మాట్లాడతారు. అద్భుతంగా నటిస్తారు. చాలా మంచి వ్యక్తి. ఈ ప్రయాణంలో నాకెంతో అండగా నిలబడ్డారు. ఆయనతో మళ్లీ మళ్లీ నటించాలని అనుకుంటున్నాను.

**ఆడియెన్స్ అభిరుచి చాలా మారింది కదా?**

ప్రస్తుతం ఆడియెన్స్ రెగ్యులర్ చిత్రాల్ని చూడటానికి అంతగా ఇష్టపడటం లేదు. కొత్త కంటెంట్ ఉంటేనే, ఇంట్రెస్టింగ్ ఎలిమెంట్ ఉంటేనే ఆడియెన్స్ థియేటర్లకు వస్తున్నారు. కరోనా తరువాత ఆడియెన్స్ అభిరుచి మారిపోయింది. నాకు ఇంత మంచి సినిమా, పాత్ర రావడం ఆనందంగా ఉంది.

**'శంబాల' ఎలా ఉండబోతోంది?**

'శంబాల' ప్రారంభమైన ఐదు నిమిషాల్లోనే ఆ ప్రపంచంలోకి వెళ్తారు. ఇలాంటి చిత్రాన్ని థియేటర్లో చూస్తేనే ఆ వైబ్, ఆ ఫీలింగ్ వస్తుంది. విజువల్‌గా, సౌండ్ పరంగా చాలా గొప్పగా ఉంటుంది. అన్ని రకాల ఎమోషన్స్‌ను టచ్ చేస్తూ తీసిన ఈ చిత్రం ఈ క్రిస్మస్‌కి సరైన ఆప్షన్ అని అనుకుంటున్నాను.

**తదుపరి చిత్రాల గురించి చెప్పండి? ఫ్యూచర్‌లో ఎలాంటి పాత్రల్ని ఎంచుకోవాలని అనుకుంటున్నారు?**

ప్రస్తుతం పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీలో ఫ్యాంటసీ మూవీని చేస్తున్నాం. అది ఓ 500 ఏళ్ల క్రితం జరిగే కథ. చాలా భారీ ఎత్తున నిర్మిస్తున్నారు. ఎప్పుడూ కూడా నాకు కంఫర్ట్‌గా ఉండే రోల్స్‌ను ఎంచుకుంటాను. స్టోరీకి తగ్గట్టుగా పాత్ర డిమాండ్ చేస్తే రొమాంటిక్ సీన్లను కూడా చేస్తాను. ఛాలెంజింగ్ రోల్స్ చేయాలనే కోరిక ఉంటుంది. మంచి చిత్రాలను చేయాలని, మంచి కథల్ని చెప్పాలని అనుకుంటున్నాను.

**సినీ ప్రయాణంలో పేరెంట్స్ సపోర్ట్ గురించి చెప్పండి?**

నా తల్లిదండ్రుల సపోర్ట్ లేకపోతే నేను ఈ స్థాయికి వచ్చేదాన్ని కాదు. మా అమ్మ, అన్న ఎప్పుడూ నాతోనే ఉంటారు. నా పాత్రల ఎంపికలో వారి ప్రాధాన్యం కూడా ఉంటుంది. నా కలలకు ఎప్పుడూ సపోర్ట్ చేస్తుంటారు.

**ఇప్పటి వరకు సినిమా చూసిన వారు మీకు ఇచ్చిన కాంప్లిమెంట్స్ గురించి చెప్పండి?**

'శంబాల' ప్రీమియర్లు చూసిన వారంతా కూడా నా పాత్రని చూసి షాక్ అవుతున్నారు. థియేటర్ నుంచి బయటకు వచ్చాక నన్ను చూసే దృక్పథం మారిపోతోంది. ఇలాంటి పాత్రలు కెరీర్‌లో మళ్లీ మళ్లీ రావు. జీవితంలో ఒకేసారి ఇలాంటి పాత్రలు వస్తుంటాయి. నా కెరీర్ ఆరంభంలోనే 'శంబాల' లాంటి చిత్రం, దేవి లాంటి పాత్ర రావడం నా అదృష్టం.

**'శంబాల' గురించి ఫైనల్‌గా చెప్పండి?**

'శంబాల' చిత్రానికి వస్తున్న ఆదరణ చూస్తుంటే నాకెంతో సంతోషంగా ఉంది. ప్రీమియర్లకు వస్తున్న స్పందన చూసి టీం ఫుల్ ఖుషీగా ఉంది. 'శంబాల' అందరినీ ఆకట్టుకునేలా ఉంటుంది.

# అంగరంగ వైభవంగా "సుమతీ శతకం" చిత్ర టీజర్ లాంచ్ – 2026 ఫిబ్రవరి 6న విడుదల

విషన్ మూవీ మేకర్స్ బ్యానర్ పై సాయి సుధాకర్ కొమ్మాలపాటి నిర్మాతగా ఎంఎం నాయుడు రచన దర్శకత్వంలో ప్రేక్షకుల ముందుకు రానున్న చిత్రం సుమతీ శతకం. అమర్దీప్ చౌదరి, శైలి చౌదరి జంటగా నటిస్తున్న ఈ చిత్రంలో టేస్టీ తేజ, మహేష్ విట్ట, JDV ప్రసాద్, ఆకెళ్ళ గోపి కృష్ణ, కిరణ్ విజయ్, మిర్చి కిరణ్, నెల్లూరు నీరజ, మలక్పేట్ శైలజ తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఈ చిత్రానికి సుభాష్ ఆనంద్ సంగీతాన్ని అందించగా నహిద్ మహమ్మద్ ఎడిటింగ్ చేశారు. ఎస్ హలేష్ సినిమాటోగ్రాఫర్ గా చేశారు. ఫిబ్రవరి 6వ తేదీన ప్రేక్షకుల ముందుకు రానున్న ఈ చిత్ర టీజర్ ఆంధ్ర ప్రదేశ్ చీఫ్ విప్ జివి ఆంజనేయులు గారి చేతుల మీదగా లాంచ్ చేయడం జరిగింది.

ఈ సందర్భంగా కార్యక్రమ ముఖ్య అతిధి ఆంధ్ర ప్రదేశ్ చీఫ్ విప్ జివి ఆంజనేయులు గారు మాట్లాడుతూ... "చిత్ర బృందం అందరికీ మంచి సినిమా తీసినందుకు శుభాకాంక్షలు తెలుపుకుంటున్నాను. ఈ కార్యక్రమానికి వచ్చినందుకు అందరికీ అభినందనలు సినిమా మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నాను. టీజర్ చూస్తేనే ఈ సినిమా పెద్ద హిట్ అవుతుందని అర్థం అవుతుంది. భవిష్యత్ లో మరెన్నో మంచి సినిమాలు తీయాలని కోరుకుంటున్నాను. చిత్ర బృందం అందరికి అభినందనలు" అన్నారు.

అతిధి నిర్మాత, నటుడు అశోక్ కొల్ల మాట్లాడుతూ... "అందరికీ నమస్కారం.



శ్రీధర్ గారు నాకు ఎంతోకాలం నుండి తెలుసు. ఈ చిత్ర టీజర్ చాలా బావుంది. ఇప్పుడు చిన్న సినిమాలు వచ్చి పెద్ద విజయాలు సాధిస్తున్నాయి. ఈ సినిమా కూడా అలాగే పెద్ద విజయం సాధిస్తుంది అని అర్థం అవుతుంది. ఎంతో తపన ఉన్న నిర్మాత కాబట్టి మరెన్నో సినిమాలు చేయాలని ఆశిస్తున్నాను. చిత్ర బృందం అందరికీ ఆల్ ది బెస్ట్. దర్శకుడికి మంచి పేరు రావాలని కోరుకుంటున్నాను" అన్నారు.
అతిధి కంటమనేని శివ మాట్లాడుతూ... "అందరికీ నమస్కారం. ఈ కార్యక్రమానికి వచ్చిన అందరికీ ధన్యవాదాలు. చిత్ర టీం అందరికీ ఆల్ ది బెస్ట్. సినిమా మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నాను" అన్నారు.

అతిధి నిర్మాత బెల్లంకొండ సురేష్ మాట్లాడుతూ... "నాకు బాగా కావలసిన వ్యక్తులు ఈ చిత్ర నిర్మాతలు. ఈ సినిమా టీజర్ చూస్తే సినిమా కచ్చితంగా హిట్ అవుతుందని తెలుస్తుంది. ప్రస్తుతం విజయాలు అందుకుంటున్న వరుసలో ఈ సినిమా ఉంటుంది" అన్నారు.
అతిధి నిర్మాత వంశీ నందిపాటి మాట్లాడుతూ... "ఈ కార్యక్రమానికి వచ్చిన అందరికీ నమస్కారం. నిర్మాత సాయి కొమ్మాలపాటి అని సాయి గారిని పిలవడానికి నేను ఆనందంగా ఫీల్ అవుతాను.

Editor, Printed, Published and Owned by Sudheer Kumar, Printed at Ratna Graphics , # 2-3-703/7, Thirumala Nagar Colony, Opposite : Police Line , Amberpet, Hyderabad-500013, Published At H.NO. 6-3-553/G2, ClassicCourt Anexa, opp: NKM Grand, Erramanzil Colony, Somajiguda, Hyderabad-500038, T.S. E-Mail: info.southindiatimes@gmail.com. ,Contact :9000657700. RNI NO. APTEL/2012/46756